17 వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప / అన్నమయ్య

30 మంగళవారం, జులై 2024 పేజీలు: 08


# గండి బ్రహ్మోత్సవ పోస్టర్లు విడుదల

### ఎమ్మెల్సీ చేతుల మీదుగా ఆవిష్కరణ



వేంపల్లె మేజర్‌న్యూస్: రాయలసీమ జిల్లాల్లో ప్రసిద్ధి గాంచిన పుణ్యక్షేత్రం గండి వీరాంజనేయ స్వామి దేవస్థానం బ్రహ్మోత్సవ పోస్టర్లను విడుదల చేశారు. సోమవారం ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి చేతుల మీదుగా బ్రహ్మోత్సవ పోస్టర్లను గండి దేవస్థానం ఈఓ వెంకట సుబ్బయ్య, అర్చకులు కేసరిస్వామి, టిడిపి నాయకులు పోతి రెడ్డి శివ, భాను కిరణ్, కృష్ణారెడ్డిలు ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ అత్యంత వైభవంగా జరిగే గండి వీరాంజనేయ స్వామి బ్రహ్మోత్సవాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. కాలినడకన వచ్చే భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, అధికారులు ప్రత్యేక చొరవతో బ్రహ్మోత్సవాలు విజయవంతం చేయాలని ఆదేశించారు. ప్రతి ఏటా శ్రావణ మాసంలో జరిగే ఈ బ్రహ్మోత్సవాలకు ఆయా రాయలసీమ జిల్లాల నుంచి పెద్దఎత్తున భక్తులు పాల్గొంటారన్నారు.

# పేదల ఇళ్ల స్థలాలను మింగేశారు

### రవ్వల గుట్టలో బసిరెడ్డిదే హవా
### మామూళ్ల మత్తులో రెవెన్యూ కింది స్థాయి సిబ్బంది
### గ్రీవెన్స్ సెల్లో ఫిర్యాదు చేసిన ఫలితం లేదు



రాయచోటి, మేజర్ న్యూస్ : రాయచోటి పట్టణం సుద్దల వాండ్లవల్లె మార్గంలోని రవ్వల గుట్ట ప్రాంతంలో సర్వే నెంబరు 592-1, 592- 2లో 1997వ సంవత్సరంలో నాలుగవ తరగతి ఉద్యోగులకు 70 మందికి ఇంటి పట్టాలను అప్పటి రెవిన్యూ అధికారులు ఇవ్వడం ఆరిగింది. అప్పట్లో ఆ ప్రాంతం చెట్లు, పెద్ద పెద్ద బండరాళ్లతో ఉండటంతో పట్టాలు పొందిన వారు కొంత మంది ఇల్లు కట్టుకున్నారు, మరికొంత మంది కట్టుకొలేదు. రాను రాను రాయచోటి అభివృద్ధి కావడంతో భూముల ధరలకు రెక్కలు వచ్చాయి. దీంతో పేదలకు, నాలుగవ ఉద్యోగులకు ఇచ్చిన ఇంటి పట్టాలపై కొంత మంది కన్నేశారు. అయ్యప్ప స్వామి భక్తులము అని చెప్పుకుంటూ చలామణి అవుతున్న బసిరెడ్డి మరొక వ్యక్తి హరినాథ రెడ్డిలు ఇద్దరు కలసి నకిలీ పట్టాలు సృష్టించి ఇంటి పట్టాలను అమ్మి లక్షలాది రూపాయలను సొమ్ము చేసుకున్నారు. ఈ వ్యవహారం రాజకీయ, రెవెన్యూ అధికారుల సహకారంత జరిగిందని పలువురు అంటున్నారు. ఎవరైనా నాలుగవ తరగతి ఉద్యోగులు ఆ ప్రాంతంలోకి వెళ్లి ప్రభుత్వం ఇచ్చిన స్థలంలో నిర్మాణాలు చేపడితే వారిపై దాడులకు పాల్పడుతున్నారని బాధితులు వాపోతున్నారు. ప్రభుత్వం ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు ప్రతి సోమవారం నాడు కలెక్టరేట్లో గ్రీవెన్స్ సెల్ ను ఏర్పాటు చేయడం జరిగింది. సర్వే నెంబరు 592-1, 592-2లో ఇంటి చట్టాలు పొందిన నాలుగవ తరగతి ఉద్యోగులు మా పట్టాలు బసిరెడ్డి, హరినాథరెడ్డిలు ఆక్రమించి అమ్ముకున్నారని గత రెండు గ్రీవెన్స్ సెల్లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. తర్వాత ప్రస్తుతం సోమవారం గ్రీవెన్స్ సెల్లో కలెక్టర్ శ్రీధర్ చామకూరుకు జరిగిన సంఘటనపై ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. వెంటనే కలెక్టర్ స్పందిస్తూ ఆర్టీవో కమిటీ వేసి విచా రించి న్యాయం చేస్తామని కలెక్టర్ చెప్పినట్లు బాధితులు తెలిపారు.

6లో

# మదనపల్లె దస్త్రాల దహనం కేసులో ప్రభుత్వం చర్యలు

### ఇద్దరు ఆర్టీవోలు, సీనియర్ అసిస్టెంట్ సస్పెండ్..
### మిగతా అధికారులు, నాయకుల గుండెల్లో పరిగెడుతున్న రైళ్లు



మదనపల్లె మేజర్‌న్యూస్ : మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యా లయంలో దస్త్రాల దహనం ఘటనపై ప్రభుత్వం తొమ్మిది రోజు ల సుదీర్ఘ విచారణ అనంతరం ప్రభుత్వం బాధ్యులపై చర్యలకు ఉపక్రమించింది. ఈ క్రమంలో ఇద్దరు ఆర్డీఓలు సీనియర్ అసిస్టెంట్‌ను సస్పెండ్ చేసింది. ఈ మేరకు రాష్ట్ర రెవెన్యూ శా ఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రకటించగా రెవెన్యూ ప్రధాన కార్యదర్శి ఆర్ పి సిసోడియా సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. సబ్ కలెక్టర్ కార్యాలయ అగ్ని ప్రమాద ఘటనపై ఉన్నతాధి కారులకు సమాచారం ఇవ్వక పోవడం, అక్కడ పోలీ సులను సెక్యూరిటీగా పెట్టకపోవడం, రెవిన్యూ ఫైళ్లు కాలిపోవ డానికి నిర్లక్ష్యం చేయడం వంటి అభియోగాలను పోలీసులపై మోపి క్రమశిక్షణ చర్యలు తీసుకున్నారు. ఈ కొవలో పోలీస్ శాఖ నుంచి వన్ టౌన్ సీఐ వల్లిబషు వీఅర్‌కు పంపగా, కానిస్టేబుల్స్ హరిప్రసాద్, భాస్కర్‌లను సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. తాజాగా పూర్వపు ఆర్డీఓ లు మురళి, హరి ప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ గౌతమ్ తేజను సస్పెండ్ చేశారు. దీంతో అవినీతి అక్రమాలకు పాల్పడిన నాయకులతో పాటు వారికి సహకరించిన అధికారుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. ఇప్పటికే పలువురు కార్యాలయ అధికారులు, సిబ్బంది, మండల తహశీల్దార్లు, సర్వేయర్ లు, ఆర్ఐ లు, విఆర్ఓ, విఆర్ఏ లను అధికారులు విచారించిన సంగతి తెలిసిందే. కొంత మంది అధికారుల ప్రమేయం ఉందని వారిలో కొంతమందిని సస్పెండ్ చేయడంతో పాటు 7లో

# ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి

### ఎమ్మెల్యే మాధవి రెడ్డి



కడప ఐటిఐసర్కిల్, మేజర్ న్యూస్: ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే మాధవి రెడ్డి అన్నారు. కడప నగరంలో సోమవారం ఆమె పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్నారు. కడప నగరంలోని 28 వ డివిజన్ మేకలదొడ్డి దగ్గర ఉన్న వాటర్ ట్యాంక్ సందు లో నూతన రేషన్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. కడప నగరంలో 3 వ డివిజన్ లో ఎంఆర్ఎఫ్ టైర్స్ షో రూం దగ్గర పార్టీ జెండా ఆవిష్కరణ అనంతరం రెండు నూతన రేషన్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం కడప నగరంలో తిలక్ నగర్‌లో (భ్రమ్మయ్య పెట్రోల్ బంక్ ప్రక్కన)నూతన రేషన్ షాప్ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. అలాగే కడప నగరంలోని 4 వ డివిజన్ ఆర్.కె.నగర్ లో నూతన రేషన్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. కడప నగరంలోనీ అన్నమయ్య సర్కిల్ దగ్గర ఉన్న మున్సిపల్ హై స్కూల్ దితి( మధ్యానం విద్యార్థులకు భోజనం) కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మెరుగైన ఆరోగ్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలి



పులివెందుల రూరల్, మేజర్‌న్యూస్ : ధర్మవరం ఆర్ఎంబి గెస్ట్ హౌస్‌లో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్‌కి ఎస్సీ మోర్చా కడప జిల్లా అధ్యక్షుడు కోడుమూర్తి శ్రీరాములు వినతి పత్రాన్ని సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు కోడుమూర్తి శ్రీరాములు మాట్లాడుతూ ప్రజల పట్ల అవగాహనతో హాస్పిటల్స్ ప్రజలు ఆరోగ్యం గురించి వివరించడం జరిగినది. మంచి ఆరోగ్య సేవలు అందించాలని వైద్యశాఖ మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ ని కోరడమైనది. ఈ కార్యక్రమంలో బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# విహారయాత్రకి వెళ్లి గల్లంతైన ముగ్గురు యువకులు



మైదుకూరు, మేజర్‌న్యూస్ : దువ్వూరు (మం), చల్లబసాయపల్లె సమీపంలోని తెలుగు గంగ ప్రాజెక్టు, సబ్సిడీ రిజర్వాయర్-1లో దిగి ముగ్గురు యువకులు గల్లంతు అయ్యారు. ప్రొద్దుటూరుకు చెందిన ఎస్.కె. ముదాపీర్ (22), పటాన్ రంతుల్లా (23), వేంపల్లికు చెందిన సాహిద్(23)గా గుర్తించారు. వివరాలు ఎస్‌గట్టుపై దొరికిన సెల్ఫోన్లు, పర్సుల ఆధారంగా ఇద్దరు ప్రొద్దుటూరుకు చెందిన వారిగా ఒకరు వేంపల్లికు చెందిన వారుగా గుర్తించారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు తెలిపారు.

# ముగిసిన శిక్ష సప్తాహ్ వారోత్సోవాలు



కె.వి పల్లి మేజర్ న్యూస్ కె.వి పల్లి ప్రభుత్వ పాఠశాలలోకేంద్ర ప్రభుత్వం జాతీయ విద్యా విధానం- 2020ను ప్రవేశపెట్టి నాలుగు సంవత్సరాలు పూర్తయిన సందర్భం గా జూలై 22వ తేదీ నుండి జూలై 29వ తేదీ వరకు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో శిక్ష సప్తాహ్ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించడం జరిగింది. జాతీయ విద్యా విధానం-2020 ప్రకారం దేశంలో విద్యాభివృద్ధి చేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాల్ని నిర్వహించడం జరిగింది. సోమవారం సామాజిక భాగస్వామ్య దినోత్సవంలో భాగంగా పాఠ శాలల్లో విద్యార్థులు ఉపాధ్యాయులు తల్లిదం డ్రులు దాతలు కలిసి సహపంక్తి భోజనాలు (శుభ్ దిన్ భోజన్) కార్యక్రమాలు జరిగాయి. చివరి రోజున మండ లంలోని అన్ని పాఠశాలల్లో దాతల సహకారం తో మధ్యాహ్న భోజనంతో పాటుగా స్వీట్లు, ఫలహారాలు అందివ్వడం జరిగింది. స్థానిక జెడ్పీ హై స్కూల్, కె.విపల్లి నందు జరిగిన కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి పి.రెడ్డి భాషా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదం డ్రులు, దాతలతో సహపంక్తి భోజనంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు వై.వి రమణ దాతలు ఆర్.క్రిష్ణారెడ్డి, ఆర్.రెడ్డెమ్మ, తల్లిదం డ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# డిబిఎన్ పల్లి పాఠశాలలో విద్యార్థులకు తిధి భోజనం

## పోతు గుంట రమేష్ నాయుడు



రాజంపేట, మేజర్ న్యూస్ డిబిఎన్ పల్లి ప్రాథమిక పాఠశాల నుండి సేవా పక్షోత్సవంలో భాగంగా నేడు విద్యార్థులకు తిథి భోజనం ఏర్పాటు చేయడం జరిగింది పాఠశాలలో సుమారు 180 మంది విద్యార్థులకు మాంసాహార భోజనం విజన్స్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతు గుంట రమేష్ నాయుడు సహకారంతో అందించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బయ్య తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజంపేట మండల విద్యాశాఖ అధికారులు రఘునాథరాజు, సుబ్బరాయుడు విచ్చేసి విద్యార్థులకు వడ్డించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో కూడా పూర్వ విద్యార్థులు గాని గ్రామస్తులు పిల్లలకు వారి వారి పెళ్లిరోజు గానీ ఇతర కార్యక్రమాలు పుట్టిన రోజు గాని పిల్లలకు పౌష్టిక ఆహారం అందించాలని ఈ సందర్భంగా తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ రాజంపేట అధ్యక్షులు నరసింహరాజు షేక్ అబ్దుల్లా పాఠశాల ఉపాధ్యాయులు చంద్రారెడ్డి సుబ్రమణ్యం రెడ్డి గీతాదేవి మాదాలస పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి టార్గెట్ బాల్ పోటీలలో సత్తా చాటిన విశ్వజ్యోతి స్కూల్ విద్యార్థులు




జమ్మలమడుగు రూరల్ మేజర్ న్యూస్: జులై 27 28 తేదీల్లో జరిగిన 2న్డ్ "జూనియర్ టార్గెట్ ఛాంపియన్షిప్"పోటీలలో కడప జిల్లా జట్టుకు ప్రాతినిత్యం వహించి రాష్ట్రస్థాయిలో రెండవస్థానంలో నిలిపారని విశ్వ జ్యోతి స్కూల్ పాఠశాల కరస్పాండెంట్ మా రెడ్డి తెలియజేశారు. స్థానంలో నిలిపిన విద్యార్థులకు అభినందన కార్యక్రమం ఏర్పాటు చేసి ఇలాంటి విజయాలు మరెన్నో అందుకోవాలని పాఠశాల ప్రిన్సిపల్ కిరణ్ తెలియజేశారు. విద్యార్థులు ఇలాంటి మరెన్నో విజయాలు సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు సూచనలు అందించారు. వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి మాట్లా డుతూ విశ్వజ్యోతి స్కూల్ విద్యార్థులు విద్యార్థులు చదువులోనే కాకుండా ఆటపాటల్లోనూ ముందుంటారని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల బృందం, పిఈటీ సంజీవ్, షాహినా తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# తూర్పున అతివృష్టి, పడమర అనావృష్టి

పీలేరు మేజర్ న్యూస్ ఈ సంవత్సరం ఋతుపవనాలు గత సంవత్సరం కంటే వారం రోజులు ముందుగా వచ్చినప్పటికీని రెండు ప్రాంతాల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు గతవారంగా అల్ప పీడన ప్రభావంతో తూర్పు మండ లాలలో కుండపోత వర్షాలు పడుతున్నాయి . వంకలు వాగులు ప్రాజెక్టులు నిండాయి శ్రీశైలం గోదావరి నీరు సముద్రంలో కలుస్తున్నాయి ఎన్నో గ్రామా లు నీట మునిగాయి సుమారు లక్ష ఎకరాల లో వరి పంట నీట మునిగి కోట్ల రూపాయలు రైతులు నష్టపోయారు. ఒక గ్రామం నుండి మరొక గ్రామానికి రాకపోకలు స్తంభించాయి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎప్పటి కప్పుడు అధికారులతో ఆయాప్రాంత శాసనసభ్యులతో మాట్లాడుతూ విషయా లను తెలుసుకుంటున్నారు. ముంపు బాధితులను ప్రభుత్వం బియ్యంతో పాటు అప్పు దినుసులు మూడు వేల రూపాయల నగదు ఇచ్చారు రాష్ట్రంలో పంట నష్టం అంచనాలు వేయమని వ్యవసాయశాఖమంత్రి అచ్చం నాయుడు అధికా రులను ఆదేశించారు. అయితే పడమటి ప్రాంతాలలో మాత్రం అనావృష్టితో రైతులు అలమటిస్తున్నారు ఈ సంవత్సరం వ్యవసాయ శాఖ వరి వేరుశనగ విత్తనాలను సకాలంలో సరఫరా చేశారు. చాలీచాలని వర్షంతో రైతులు తమ పొలాలను దున్నుకొని వరి నాట్లు వేరుశనగ విత్తనాలను వేసుకున్నారు. గత నెలలో వేరుశనగ విత్తనాలను వేసుకున్న రైతులు వర్షభావంతో అలమటి స్తున్నారు. 1,50,000 ఎకరాలలో వేరుశనగ గింజలు వేశారు సుమారు 75000 ఎకరాలలో వరి నాట్లు జరిగాయి. 40 రోజులుగా వర్షాలు పడకపోవడంతోను 20 రోజులుగా ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో వేరుశెనగ పంట ఎండుతున్నది. ప్రాజెక్టులలో చెరువులలో వంకలలో చుక్కనీరు కూడా చేరలేదు. రాను రాను బోర్లలో నీటిమట్టం తగ్గుతున్నది. అనేక గ్రామాలలో తాగునీటి కొరత కోట్ల రూపాయలను రైతులు పెట్టుబడిగా పెట్టి వ్యవసాయం ప్రారంభించారు. పరిస్థితులు ఇలాగే ఉంటే పంటలు చేతికి రాకపోతే రైతులు ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రమాదం ఉంది.

# తహశీల్దార్ కార్యాలయంలో ప్రజా వేదిక



గోపవరం మండలం మేజర్ న్యూస్ గోపవరం మండల కేంద్ర ములోని తహసీల్దార్ కార్యాలయంలో ప్రజా వేదిక నిర్వహించారు. తదుపరి కాలువపల్లి సచివాలయంలో సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. హాజరు పట్టిక, మూమెంట్ రిజిస్టరు పరిశీలించడం జరిగింది. కాలువ పల్లిలో వరిలో పొలం బడి నిర్వహణపై చర్చించారు. 1 తేదీన పెన్షన్ ఏర్పాట్ల పై ప్రణాళిక రూపొం దించడం జరిగింది. మండల వ్యాప్తంగా న్యూట్రి గార్డెన్స్ ఏర్పాటు గురించి వివరించడం జరిగింది. ఉపాధి హామీలో పండ్ల తోటలు సాగు అవకాశాలు, రాయితీ పై వివరించారు. అనంతరం ఉప్పవారి పల్లిలో అంగన్వాడి కేంద్ర ను ఆకస్మికంగా తనిఖీ చేసి రిజిస్టర్ పరిశీలించారు. అవరణలో పెరటి తోటలు ఏర్పాటు చేయాలి అని తెలిపారు. వరి నారుమల్లను పరిశీలించిన పిదప రైతులకు కొనలు తుంచి నాటడం, కాలిబాటలు తీసుకోవడం వంటి ఉత్తమ యాజ మన్య పద్ధతులు గురించి,సుడోమోనస్ జీవ నియంత్రణ తెగుళ్ళ మందుల ప్రాధాన్యత, వినియోగం గురించి వివరించారు.

# గిరి కుటుంబ సభ్యుల్ని పరామర్శించిన నల్లారి కిశోర్



పీలేరు మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లాపీలేరు మండలం కావలిపల్లి పంచాయతీ ఒంటిల్లులో గతవారం మంగళ వారంరాత్రి టీడీపీ కార్యకర్త గిరినాయుడు,వారి కుటుంబ సభ్యులపై తుపాకులతో బెదిరించి చంపడానికి ప్రయత్నించిన దుండగుల కాల్పుల ఘటన కలకలం రేపింది. సమాచారం అందుకున్న తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు శాసన సభ్యులు నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి గిరి నాయుడు, వారి కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు. జరిగిన ఘటనపై వారికుటుంబ సభ్యుల్ని అడిగి తెలుసుకున్నారు. అదృష్టవశాత్తు ఎలాంటి ఘటన జరగలేదని అన్నారు. కార్యక్రమంలో టీడీపీ శ్రేణులు పురంరామ్మూర్తి, పల్లవోలు హేమ చంద్రా రెడ్డి, అమరనాధరెడ్డి, ప్రభాకర్ నాయుడు పాల్గొన్నారు.

# జనసేన సభ్యత్వ నమోదు మహాయజ్ఞం

కడప ఏడురోడ్లు మేజర్ న్యూస్: జులై 29: తమ జనసేన పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆగస్టు 5 వతేదీ వరకు పొడిగించడం జరిగిందని ఆపార్టీ సీనియర్ నేత పులివెందుల నియోజకవర్గ నాయకులు దాసరి రవిశంకర్ తెలిపారు సోమవారం ఆయన కడపలో మీడియాతో మాట్లాడారు జన సైనికుల సంక్షేమమే ధ్యేయంగా ప్రారంభించిన ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ప్రజలనుంచి వస్తున్న స్పందన హర్ష నీయ మన్నారు. వర్షాల కారణంగా ఆగస్టు 5 వరకు పొడిగించడం పట్ల కార్యకర్తలకు మరో అవకాశం కల్పించారని చెప్పారు

# ఎస్సీ, ఎస్టీ కాలనీల అభివృద్ధిని విస్మరించిన గత ప్రభుత్వం



కెవిపల్లి మేజర్ న్యూస్ కె.వి. పల్లి మండలం మఠంపల్లి గ్రామ పంచాయతీ, కలికిరి వాండ్లపల్లి లో గుడిసెలలో నివాసం ఉంటున్న గిరిజనులకు శాశ్వత పక్క గృహాలు నిర్మించాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి టిఎల్ వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు శుక్రవారం ఆయన గిరిజనలు నివాసం ఉంటున్న గుడిసెల వద్దకు వెళ్లి గిరిజనులతో మాట్లాడటం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం మాది ఎస్సీ ఎస్టీల ప్రభు త్వం చెప్పు కున్నప్పటికీ ఎస్సీ ఎస్టీలు అభివృద్ధికి ఏమాత్రం నోచుకోలేదన్నారు స్థానికంగా ఇక్కడ పూరి గుడిసెల్లో నివాసముంటున్న నిరుపేద గిరిజనులకు పక్కా ఇల్లు నిర్మిస్తామని ప్రభుత్వంలోని పెద్దలు హామీలు ఇచ్చిన అవి మాటలకే పరిమితం అయ్యాయి అని అన్నారు కూలి పనులు చేసుకుంటూ గిరిజన బిడ్డలు ప్లాస్టిక్ పట్టలు తో గుడిసెలు నిర్మించుకున్న వాటిని పోలీసులు, అధికారుల చేత పీకించి గిరిజనులను భయభ్రాంతుల గురి చేసిన పరిస్థితి అక్కడ ఉండేది అన్నారు సిపిఐగా గత ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటం చేసా మన్నారు గత ప్రభుత్వంలో గిరిజనులు గుడిసెలు వేసుకున్న భూమిని అగ్ర వర్ణాలు కాజేయాలని అనేక ప్రయత్నాలు చేశారన్నారు వారికి ఎమ్మెల్యే కూడా మద్దతు ఇవ్వడం జరిగిందన్నారు అయినను ఏమాత్రం వెనకడుగు వేయకుండా మేము ఎర్రజెండా పట్టుకుని పోరాటం చేసామన్నారు. ఈ కూటమి ప్రభుత్వమైన ఈ గిరిజనులు బిడ్డలను ఆదుకొని వారికి శాశ్వత పక్కా గృహాలు నిర్మించాలని వారు డిమాండ్ చేశారు.

# ఫైర్ సర్టిఫికెట్ లేని ప్రవేట్ స్కూల్స్‌పై చర్యలు తీసుకోవాలి

## ఆర్‌విపిఎస్ రాష్ట్ర కార్యదర్శి కేసీ.పాములేటి



జమ్మలమడుగు రూరల్ మేజర్ న్యూస్: జమ్మలమడుగులో ఉండే ఆర్అండ్‌బి అతిథి గృహం నందు ఆర్‌విపిఎస్ రాష్ట్ర కార్యదర్శి కేసీ.పాములేటి విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా పాములేటి మాట్లా డుతూ జమ్మలమడుగు పట్టణం ఉన్న ప్రముఖ ప్రవేట్ స్కూల్స్‌కు ఫైర్ సర్టి ఫికెట్ లేకున్నా ప్రభుత్వ నిబంధనలకు విద్ధముగా స్కూల్ నడుపుతున్నారు అని అదే విధంగా డీకేటీ స్థలం లో బిల్డింగ్ నిర్మిచుకొని స్కూల్స్ నడుపుతున్నారు మరి కొన్ని షాపింగ్ కంప్లే లో మరి కొన్ని రెసిడెన్సీ ఏరియాల్లో ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా మోసం చేస్తు కొనసాగిస్తున్నా విద్యశాఖ అధికారులు నిమ్మకు నీరు ఎక్కిన విధంగా వ్యాహరిస్తున్నారు కనీసం తనిఖీలు చేయ కుండా ప్రవేట్ స్కూల్స్ నందు వత్తాసు పలుకుతున్న విద్యాశాఖ అధికారులపై తాగు చర్యలు తీసుకోవాలని రాయలసిమా విద్యార్థి పోరాట సమితి ఆధ్వర్యం లో పోరాటం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమం లో నాయకులు దళిత ఫెడరేషన్ అధ్యక్షులు మల్లయ్య పాల్గొన్నారు.

# జనసేన సభ్యత్వ నమోదు పొడిగింపు

## పులివెందుల నియోజకవర్గ జనసేన నాయకుడు జగదీష్




పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ జనసేన సభ్యత్వ నమోదు కార్య క్రమాన్ని ఆగస్టు 5 వరకు పొడిగించినట్లు పులివెందుల నియోజవర్గ జనసేన నాయకుడు జగదీష్ తెలిపారు. జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమం ఈనెల 18న జనసేన అధ్యక్షుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రారంభించారన్నారు. ఈ సభ్యత్వ నమోదు కార్య క్రమాన్ని ఆదివారంతో ముగిసింది. కానీ జనసేన అభిమానులు, కార్యకర్తలు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పొడిగించాలంటూ పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లారన్నారు. కార్యకర్తల విజ్ఞప్తి మేరకు పవన్ కళ్యాణ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని 5 వరకు పొడిగించారన్నారు. ఇప్పటికే సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని ఆయన అన్నారు. ప్రజలు తమ సభ్యత్వ నమోదును ఆగస్టు 5లోగా చేసుకోవాలని జగదీష్ పిలుపునిచ్చారు సభ్యత్వ నమోదు పొడిగించడంపై పవన్ కళ్యాణ్‌కు జగదీష్ అభినందనలు తెలిపారు.

## ఆధునికాంధ్ర సాహిత్యం సినారె సొంతం

### ఆచార్య టి రామప్రసాద రెడ్డి



కడప కల్చరల్ మేజర్ న్యూస్: తెలుగు సాహిత్యంలో వందకు పైగా రచనలు చేసి సాహితీ జ్ఞాన పీఠా న్నధిష్ఠించిన మహాకవి డా సి. నారా యణ రెడ్డి అని సి.పి. బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య టి.రామ ప్రసాద రెడ్డి పేర్కొన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి. బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సోమవారం సి కె సంపత్‌కుమార్ పఠన మందిరం లో జ్ఞానపీఠ పురస్కార గ్రహీత డా సి.నారాయణ రెడ్డి 94వ జయం తిని నిర్వహించింది. ఇందులో ముందుగా బ్రౌన్ కేంద్రం సంచాలకులు, సిబ్బంది, కలసి సి.నారాయణ రెడ్డి చిత్రపటానికి పూలమాల సమర్పించి నివా ళులు అర్పించారు. అనంతరం ఆచార్య టి.రామప్రసాద రెడ్డి మాట్లాడుతూ డా సి.నారాయణ రెడ్డి పరిశోధించి రచించిన 'ఆధునికాంధ్ర కవిత్వం సంప్ర దాయములు, ప్రయోగములు' అనే గ్రంథం గొప్ప ప్రామాణిక గ్రంథం గా సాహితీ చరిత్రలో నిలిచిపోయిందని అన్నారు. సిపి బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంతో సినారెకు చాలా అనుబంధం ఉందని, బ్రౌన్ పరిశోధన కేంద్రానికి 1998లో ఒకసారి, 2003లో మరోసారి రావడమే కాక రాజ్యసభ సభ్యులుగా ఆయన తన నిధుల నుండి రెండవ అంతస్తుకు రూ.10 లక్షలు ఇచ్చారని అన్నారు. హైదరాబాదులోని డా బి.ఆర్.అంబేద్కర్ సారస్వత విశ్వవిద్యాల యానికి తొలి ఉపాధ్యక్షత వహించిన ఘనత సినారెదే అని అన్నారు. కార్యక్రమంలో సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం గ్రంథాలయ సహాయ కులు జి.హరిభూషణరావు, సిబ్బంది హరి, అరుణమ్మ, అనిల్ కుమార్, శ్రీకాంత్, సురేష్, సుబ్బయ్య, రేవంత్, రమేష్, నాగేంద్ర పాల్గొన్నారు.

## విద్యార్థులకు భోజనం ఏర్పాటు



చెన్నూరు మేజర్ న్యూస్ : మండలం లోని కొక్కరాయపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో దాత మాజీ ఎంపీటీసీ వాసుదేవరెడ్డి శిక్షా సప్తహాలో భాగంగా తిధి భోజనం ఏర్పాటు చేశారు. తిధి భోజనం సందర్భంగా పాఠశాలలోని పిల్ల లందరికీ మాంసాహార భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రెండవ ఎంఈఓ సునీత హాజ రయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద పిల్లలకు ఒక రోజు రుచికరమైన ఆహారం అందించాలనే ప్రభుత్వ ఆదేశాలతో దాత వాసుదేవరెడ్డి తిధి భోజనం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.విద్యార్థులకు భోజనం ఏర్పాటు చేసిన సందర్భంగా వాసుదేవ రెడ్డిని అధికారులు తల్లిదండ్రులు ఉపాధ్యా యులు పూలమాల వేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపా ధ్యాయురాలు హేమలత, వీరనారాయణ, స్థానిక నాయకులు చెన్నూరు రాంప్రసాద్, సిఆర్పి విజయమ్మ, సూరి, లక్ష్మణ్, రవి గురయ్య, సుగుణమ్మ నాయకులు పాల్గొన్నారు.

## జనసేన క్రియాశీలక సభ్యత్వాన్ని నమోదు చేసుకోండి

### జనసేన నాయకులు అద్దంకి విశ్వనాథ్

చెన్నూరు మేజర్ న్యూస్ : జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్య క్రమం త్వరలో ముగుస్తుందని ఈ మేరకు మండలంలోని జనసేన నేతలు పవన్ కళ్యాణ్ అభిమానులు జనసేన సభ్యత్వం తీసుకోవాలని జనసేన చెన్నూరు మండల అధ్యక్షులు అద్దంకి విశ్వనాథ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సభ్యులుగా భాగస్వాములై మిగిలిన వారితో కూడా సభ్యత్వ నమోదు చేయించాలన్నారు.ఈ సభ్యత్వం చేయించుకోవడం వల్ల రూ.5 లక్షలు ప్రమాద జీవిత బీమా సౌకర్యం,ప్రమాద భీమా రూ.50 వేలు కల్పిస్తామన్నారు.ఇంకా ఎవరైనా క్రియాశీలక సభ్యత్వం చేసుకోకుండా ఉంటే మండలంలోని జనసేన నేతలు, కార్యకర్తలు సభ్యత్వం నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు.

## ఇంటి వద్దకే పెన్షన్ పంపిణీ

### ఎంపీడీవో రామకృష్ణ

కలికిరి మేజర్ న్యూస్ ఇంటి వద్దకే పెన్షన్ కార్యక్రమాన్ని లబ్ధిదారులు అందరు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో రామకృష్ణ తెలిపారు. ఆగస్టు ఒకటో తేదీన వితంతు, వికలాంగ, వృద్ధులకు ప్రభుత్వం అందించే పెన్షన్‌ను అన్ని గ్రామాల్లో లబ్ధిదారుల ఇంటి వద్దనే సచివాలయం సిబ్బంది ఆధ్వర్యంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమం జరుగుతుందని, ప్రజలందరూ (లబ్ధిదారులు) ఒకటో తేదీన తప్పని సరిగా ఇంటి వద్దనే ఉండి పెన్షన్ తీసుకోవాలని ఆయన కోరారు.

## హెడ్ గేర్ పై అవగాహన ర్యాలీ



పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ పులివెందుల లోని గాంధీ సర్కిల్‌లో హెడ్‌గేర్‌పై ర్యాలీని పులివెందుల జూనియర్ సివిల్ జడ్జ్ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వ హించడం జరిగింది. హెడ్‌గేర్ వల్ల మనం ప్రాణాలతో పాటు మన కుటుంబ సభ్యుల ఆశలు కూడా నిలపడతా యని అలాగే మనం ఇంకొకరికి ఆదర్శంగా కూడా నిలబడతామని ఆయన తెలిపారు. రోడ్డు భద్రతలు పాటించడం తో పాటు ఈ హెల్మెట్ ని కూడా తప్పనిసరిగా దరించాలంన్నారు. కార్యక్రమంను మండల లీగల్ సర్వీస్ సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ప్యానల్ లాయర్స్ , డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ క్రిష్ణమూర్తి, సంయు గాజు ఫ్యాక్టరీ మేనేజర్ సెంథిల్ కుమార్ మరియు ఫ్యాక్టరీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### టిడిపి ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి



పులివెందుల మేజర్ న్యూస్ ప్రజా సమస్యల పరిష్కారం కోసం అను నిత్యం పోరాడుతానని టిడిపి ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. వాటిలో భాగం గా సోమవారం పులివెందుల లోని ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి స్వగృహం నందు ప్రజాదర్బార్ నిర్వహించడం జరి గింది. ప్రజలు, వివిధ శాఖల సంబంధించి అధికారులు ఆయనను కలిసి సమస్యలను విన్నవించారు. రాంగోపాలరెడ్డి వినతులను స్వీకరించి సమస్య లను పరిస్కారము చేసేలా చొరవ చూపారు. కార్యక్రమంలో టిడిపి నాయ కులు ప్రజలు పాల్గొన్నారు.

## కొత్త రకాలు నూతన వ్యవసాయ పద్ధతులు పాటిస్తే మంచి దిగుబడి సాధించవచ్చు

### వ్యవసాయ సహాయ సంచాలకులు డాక్టర్ బి సుమతి

రామాపురం మేజర్ న్యూస్: కొత్త రకాలు నూతన వ్యవసాయ పద్ధతులు పాటిస్తే మంచి దిగుబడి పెంపొందించవచ్చునని సహాయ సంచాలకులు డాక్టర్ సుమతి అన్నారు. మండలంలోని గోపగుడిపల్లి గ్రామానికి చెందిన రైతు శ్రీనివాసులు పొలములో సోమవారం కె.వి.కె ఊటుకూరు కడప ద్వారా జాతీయ ఆహార భద్రత మిషన్లో భాగంగా వేరుశనగలు సామూహిక ప్రథమ శ్రేణి క్షేత్ర ప్రదర్శనలను డాక్టర్ వి సుమతి సహాయ పరిశోధన సంచాలకులు వారి ఆధ్వర్యంలో సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ కొత్త రకాలు నూతన వ్యవసాయ పద్ధతులు పాటిస్తే మంచి దిగుబడి పెంపొందించాలనేదే సామూహిక ప్రథమ శ్రేణి క్షేత్ర ప్రదర్శన ముఖ్య ఉద్దేశ మన్నరు. రైతు ఉత్పత్తి దారుని సంస్థల ద్వారా విక్రయం చేపట్టడం వలన రైతులకు అధిక ధర లభిస్తుందని తెలిపారు. వర్షాధారిత వేరుశనగలో పొటాష్ వినియోగం మీద క్షేత్ర పరిశీలన చూస్తూ వ్యవసాయ పరిశోధన స్థానం తిరు పతి వారు అందజేస్తున్న పరిశోధన ఫలితాలను రైతు స్థాయిలో ప్రదర్శించడం వలన నూతన యాజమాన్య పద్ధతులపై రైతులు మొగ్గు చూపే అవకాశం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో వీరయ్య, కార్యక్రమ సమ న్వయకర్త, డాక్టర్ విశ్వనాథ్ శాస్త్రవేత్త తెగుళ్ల విభాగము. తిరుపతి డాక్టర్ వి శిల్పకళ శాస్త్రవేత్త సస్య రక్షణ విభాగము డాక్టర్ కే సాయిమహేశ్వరి. శాస్త్రవేత్త సేద్యవిభాగము కృషి విజ్ఞాన కేంద్రం శ్రీకాంత్. మండల వ్యవసాయ అధికా రిని వై నాగమణి, విఏఏ గోపగుడపల్లి. రైతులు పాల్గొన్నారు.

## రైతు సేవా కేంద్ర సిబ్బందికి శిక్షణా కార్యక్రమం



పెండ్లిమర్రి మేజర్ న్యూస్ పెండ్లిమర్రి మండలంలోని రైతసేవా కేంద్ర సిబ్బందికి వ్యవసాయ కార్యాలయంలో జి పి ఓబులేష్ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ఖరీఫ్ లో వ్యవసాయ శాఖ చేపట్టిన విషయాల గురించి వివరించడం జరిగింది. తదనంతరం ఉపాధి హామీ పతాకము ఓబుళమ్మ మాట్లాడుతూ ఉపాధి హామీ పతాకము క్రింద పండ్లతోటల సాగుపై అవగాహనా కల్పించారు. కార్య క్రమములో వ్యవసాయ విస్తరణాధికారి గంగాధర్‌రెడ్డి, ఉపాధిహామీ నాగమలేశ్వరమ్మ, టెక్నీకల్ అసిస్టెంట్లు రైతసేవా కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు సత్వరం పరిష్కరించండి: కలెక్టర్ లోతేటి



కడప కలెక్టరేట్ మేజర్ న్యూస్: పలు సమస్యల పరిష్కారం కోసం.. జిల్లా కేంద్రానికి వచ్చే అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారాయాలని చూపాలని.. కలెక్టర్ శివశంకర్ లోతేటి అన్ని ప్రభుత్వ శాఖల అధికారులను ఆదేశించా రు.సోమవారం కలెక్టరేట్లోని గ్రీవిన్స్ సెల్ హాల్లో.. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి కలెక్టర్ శివశంకర్ అదితి సింగ్, డిఆర్వో గంగాధర్ గౌడ్, ఐసిడిఎస్ పీడి శ్రీలక్ష్మి హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు.. క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదా రుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పని సరిగా పరిష్కరించా లన్నా రు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్ చేసి పరిష్కారం చూపాల న్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పది



రామాపురం మేజర్ న్యూస్: అన్ని దానాల కల్లా అన్నదానం గొప్పదని నీలకంఠరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉర్దూ పాఠశాల చైర్మన్ సలీం అన్నారు. మండలం లోని నీలకంఠ రావు పేట ఉర్దూ ఉన్నత పాఠశాల నందు సోమవారం పాఠశాల కమిటీ చైర్మన్ సలీం పాఠశాల విద్యార్థులుకు తిథి భోజనం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ విద్యార్థులకు తిథి భోజనం పెట్టడం నాకు ఎంతో సంతోషంగా ఉందని ఆయన అన్నారు. ఎవరైనా దాతలు ముందుకు వచ్చి పేద విద్యార్థులకు అన్న దానం చేయడం విశేషం అన్నారు. కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మినుము పంటను ఆశించే పురుగులపై అప్రమత్తంగా ఉండాలి

### వ్యవసాయ అధికారిని శ్రీదేవి



చెన్నూరు మేజర్ న్యూస్ : మినుము పంటను ఆశించు పురు గుల పై రైతులు అప్రమత్తం గా ఉండాలని మండల వ్యవ సాయాధి కారి శ్రీదేవి సూచించారు. మండ లంలో ముండ్లపల్లి గ్రామ పొలాల్లో సాగు చేసిన మినుము పంటలను విఏఏ,రైతులతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.అనంతరం ఆశించిన తెగుళ్ల గురించి వివరించారు.ఈ సంద ర్భంగా మినుము పంటలో తెగుళ్లు,పురుగుల నివారణకు పాటించాల్సిన సస్యరక్షణ చర్యలు, యాజమాన్య పద్ధతుల గురించి అవగాహన కల్పించారు. ప్రస్తుతం మినుముపంట ఎదిగే దశలో వుందని పైరుపై మారుకా మచ్చ పురుగు ఉందన్నారు.ముందు జాగ్రత్త చర్యగా లీటరు నీటికి 5మీలీ వేప నూనె ను కలిపి పిచికారీ చేయాలనీ సూచించారు. మారుకా పురుగు నివారణకు ధయోడికార్బ్ 1 గ్రాము లీటరు నీటికి లేదా అస్ఫేట్ 1 గ్రాము లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలన్నారు. పురుగు ఉధృతి అధికంగా ఉన్నపుడు ఇమా మెక్టేన్ బెంజోయేట్ 0.4 గ్రాములు లీటరు నీటికి లేదా స్పెనోసాడ్ 0.3 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలని సూచించారు. రైతులు పొలంలో గట్టు పై కలుపు లేకుండా చూడాలని, పంటకు అవసరమైన మొతాదులో మాత్రమే తడులను ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవ సాయ అధికారులు ఇందిర, స్వర్ణ, రైతులు పాల్గొన్నారు.

## గంజాయి స్వాధీనం

చెన్నూరు మేజర్ న్యూస్ : గంజాయి స్వాధీనం చేసుకున్న ఘటన చెన్నూరు పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మైదుకూరులోని విజయ నగర్ కాలనీలో నివాసం ఉండే చిన్న వీరన్న కుమారుడు చిన్న చెన్నయ్య గారి పుల్లయ్య అలియాస్ దొమ్మర పుల్లయ్య (70) అనే వ్యక్తి వద్ద నుండి మండల పరిధిలోని రాజంపేట బైపాస్లో ఉన్న డిఎస్ఆర్ కల్యాణ మండపం వెనుక విక్రయానికి ఉంచిన 3.3 కేజిల గంజాయిని చెన్నూరు ఇంచార్జి సీఐ నారాయణ యాదవ్ తన సిబ్బందితో కలిసి స్వాధీనం చేసుకుని సదరు వ్యక్తి పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

సూర్య
www.SURYAA.com
30 మంగళవారం, జులై 2024

# నిర్ణీత సమయంలోగా ప్రజా సమస్యలను పరిష్కరించాలి

**-పోలీస్ అధికారులకు ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశం**



కడప క్రైమ్, మేజర్‌న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కార వేదిక" లో వచ్చే ఫిర్యాదులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా ఎస్.పి వి.హర్షవర్ధన్ రాజు పోలీస్ అధికారులను ఆదేశించారు. జిల్లా నలుమూలల నుండి సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలోని పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆధ్వర్యంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. ప్రజల నుండి జిల్లా ఎస్పీ నేరుగా ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను ముఖాముఖి మాట్లాడి అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులను సంబంధిత పోలీస్ అధికారులకు అప్పగించి సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు. వికలాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు మొదట ప్రాధాన్యతనిస్తూ సత్వరమే సమగ్ర విచారణ జరిపి, వారి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేనటువంటి ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లో, సర్కిల్ కార్యాలయాలు, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చని సూచించారు . సదరు ఫిర్యాదులను "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" ఫిర్యాదులుగానే పరిగణించి సకాలంలో సత్వర న్యాయం చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ . హర్షవర్ధన్ రాజు తెలిపారు. కార్యక్రమంలో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అదనపు ఎస్పీ జి.వెంకటరాముడు, ఫిర్యాదుదారులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్‌కు బత్యాల వినతి



అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్: రాజంపేట, రైల్వేకోడూరు నియోజవర్గాల్లోని పుల్లంపేట, ఓబులవారిపల్లె, కోడూరు, పెనగలూరు మండలాల్లో నెలకొన్నటువంటి భూ సమస్యలుతో పాటు తహసిల్దార్ కార్యాలయాల్లో జరిగిన అవినీతి అక్రమాల పై విచారణ చేపట్టాలని ముఖ్యంగా తాగునీటి సమస్యలను పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , రాజంపేట అసెంబ్లీ ఇన్‌చార్జ్ బత్యాల చంగల్ రాయుడు సోమవారం నాడు అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్‌ని కలెక్టరేట్‌లో కలసి వినతి పత్రాన్ని అందజేసి విన్నవించారు.అనంతరం కలెక్టర్ తో ప్రత్యేకంగా సమావేశమై ఎక్కడెక్కడ ఏ మండలాల్లో ఏ ఏ సమస్యలు ఉన్నాయో వివరంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముందుగా జిల్లా కలెక్టర్ గారికి తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామివారి తీర్థప్రసాదాలను అందజేసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పలువురు కూటమి పార్టీల నేతలు, పలు గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# అమ్మవారి జాతరలో వైభవంగా బండలాగు పోటీలు



కలసపాడు మేజర్‌న్యూస్ : కలసపాడు లోని పుల్లారెడ్డి పల్లె రోడ్డులో అంకాలమ్మ పరమేశ్వరి అమ్మవారి తిరునాళ్ల సందర్భంగా గత మూడు రోజుల నుండి అమ్మవారికి ప్రత్యేక పూజలు హోమాలు,బోనాలు సమర్పించారు. సోమవారం చివరి రోజు కావడంతో బండలాగుడు పందెం నిర్వాహకులు నిర్వహించారు. పందెంలో గెలిచిన వృషభ రాజములకు మొదటి బహుమతిగా 40 వేలు బద్వేల్ మాజీ మార్కెట్ యాడ్ చైర్మన్ రంతు అందించారు. ఈ పందాలను చూసేందుకు చుట్టుపక్కల గ్రామీణ ప్రాంతాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

# మండల ప్రజలకు అందుబాటులో ప్రభుత్వ ఆధార సెంటర్లు




చిట్వేలి, మేజర్‌న్యూస్ : అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం ప్రజల సౌకర్యార్థం చిట్వేలి మండలానికి ప్రభుత్వ శాశ్వత ఆధార్ సెంటర్ లను మంజూరు చేయడం జరిగింది ప్రభుత్వ ఆధార్ సెంటర్లు పనిచేస్తూ ఉన్నాయని చిట్వేలి సచివాలయంలోనూ, నగిరిపాడు సచివాలయంలోనూ, పోలో పల్లి సచివాలయంలో ఆధార్ సెంటర్లు ప్రజలకు అందుబాటులో ఉంటా యని వాటిని వినియోగించుకోవాలని ఎంపీడీవో కోరారు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా మీరు ఆధార్ అప్డేట్ చేపించుకునే ప్రతి విషయానికి కూడా ప్రభుత్వం నియమించిన రుసుము మాత్రమే వసూలు చేస్తారని ఆయన అన్నారు మండల ప్రజలు వాటిని ఉపయోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు ఆధార్ కార్డు అనేది నిత్యం ప్రతి వ్యక్తికి అవసరమని ఆధార్ కార్డు కు ఫోన్ నెంబర్ లింక్ చేసుకోవడం కానీ, అడ్రస్ మార్చుకోవడం కానీ, ఆధార్ అప్డేట్ చేసుకోవడం గాని, పుట్టినరోజులు ఏవైనా తేడాలు ఉన్నట్లయితే పదవ తరగతి మార్క్ లిస్ట్ ఆధారంగా మార్చుకోవచ్చని తెలిపారు.

# యువకునిపై తుపాకితో కాల్పులు

**పెల్లెట్లు తగలడంతో యువకునికి తీవ్ర గాయాలు**

**పోలీసుల అదుపులో నలుగురు నిందితులు**




మదనపల్లె క్రైమ్, మేజర్ న్యూస్: మదనపల్లె నవోదయ కాలనీలో ఆదివారం అర్ధ రాత్రి ఓ బ్యాచ్ వీరంగం చేసింది. స్థానికంగా ఉండే రెడ్డి ప్రవీణ్ (24) అదే కాలనీలో ఉండే కొందరు యువకులు నేను ఇక్కడ చెప్పిందే వినాలి. కాదు ఇక్కడ నేను చెప్పిందే వినాలని గొడవ పడుతుంటే వెళ్లి గొడవ పడవద్దని అడ్డుకున్నాడు. దీంతో ఆగ్రహించిన కాలనీలోని దివాకర్ అనే వ్యక్తి తుపాకితో కాల్పులకు తెగబడ్డాడు. ఆ శబ్దంతో ఉలిక్కిపడ్డ కాలనీవాసులు వెంటనే పోలీసులకు సమాచారమిచ్చారు. తాలూకా సీఐ శేఖర్, ఎస్ఐలు రవికుమార్, వెంకటేశ్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. దివాకర్, ఆనంద్ గొడవ పడుతుంటే చూసి అడ్డుకున్న రెడ్డి ప్రవీణ్ ను తుపాకీతో కాల్చగా బాదితుడు రెడ్డి ప్రవీణ్ తీవ్రంగా గాయపడ్డాడని తెలుసుకుని చికిత్స కోసం బాధితులని స్థానిక జిల్లా ఆసుపత్రికి కుటుంబీ కులు తరలించారు. గొడవ జరిగిన ప్రదేశంలో ఉన్న యువకులు దివాకర్, ఆనంద్, సురేశ్, అన్సర్ అనే యువకులను సీఐ అదుపులోకి తీసుకున్నారు. వారిని తాలూకా పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చి కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు తెలిపారు.

# దాతల దాతృత్వం గొప్పది

**ప్రధానోపాధ్యాయులు**



కమలాపురం, మేజర్‌న్యూస్: ఇండ్లలో నిర్వహించుకునే పండుగలు, వార్షికోత్సవాలు, పుట్టినరోజులు వంటి శుభకార్యాల సందర్భంగా సమాజంలోని దాతల సహకారంతో విద్యార్థులకు తిథి భోజనం అందిస్తున్నామని ప్రధానోపాధ్యాయులు తెలిపారు, వీరపునాయినిపల్లి మండల పరిధిలోని ఉరుటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శిక్షాసప్తాహ వారోత్సవాల ముగింపు సందర్భంగా సోమవారం విద్యార్థులందరికీ తిథి భోజనం ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా హెచ్ ఎం మాట్లాడుతూ ఎస్ సురేష్ కుమార్ రెడ్డి 235 మంది విద్యార్థులందరికీ రుచికరమైన పాయసం అందజేయడం జరిగిందన్నారు. కాబట్టి దాతలు దయతో ప్రతిఫలం ఏమి ఆశించకుండా విద్యార్థులకు మంచి పోషకాహారాన్ని అందించడంలోనే వారి దాతృత్వపు నిజమైన స్ఫూర్తి దాగి ఉందనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలన్నారు. వారి మంచితనాన్ని విద్యార్థులందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు, దయార్థ హృదయంతో తెలియని వ్యక్తికి సహాయం చేయడం, ఎదురైన వ్యక్తికి చిరునవ్వు అందించడం వంటి చిన్న చిన్న పనుల వలన సమాజంలో పెద్ద మార్పు వస్తుందన్నారు. దాతలు విద్యార్థుల తిథి భోజనం కోసం పూర్తి భోజనం కానీ, లేకపోయినట్లయితే చికెన్, స్వీట్లు, పండ్లు, మొలకలు మొదలైన ఆహార పదార్థాలను కానీ అందించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సబ్ కలెక్టర్ కార్యాలయం ఘటనను వైకాపాపై రుద్దడం సబబు కాదు

**మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి ఆగ్రహం**




మదనపల్లె, మేజర్‌న్యూస్ :మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన అగ్నిప్రమాదంలో పలు రికార్డులు దగ్ధమయ్యాయని,ఈ ప్రమాదాన్ని పనిగట్టుకొని వైకాపా నాయకులపై రుద్దడం సబబు కాదని మాజీ ఎమ్మెల్యే, వైకాపా నాయకులు డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం దేశాయ్ ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మునిసిపల్ చైర్ పర్సన్ వి.మనూజా రెడ్డి,సీనియర్ నాయకులు జన్నే రాజేంద్ర నాయుడు,కౌన్సిలర్లు పాల్ చంద్రశేఖర్,నర్రీ బాబాయ్, రేణుకమ్మ, కొండుపల్లి ప్రసాద్ బాబు,ఆంజనేయులు,బండపల్లి వెంకట్రమణ,కోటూరి ఈశ్వర్ తదితరులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి మాట్లాడుతూ అగ్ని ప్రమాదం జరిగిన తర్వాత అందుకు కారణాలు వెలికి తీసి పనిలో పోలీసులు పడ్డారన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ కేసును ప్రత్యేకంగా తీసుకొని డిజిపి,సిఐడి చీఫ్,రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీల చేత విచారణ చేస్తున్నారన్నారు.అయితే ఎటువంటి ఆధారాలు లేకుండానే వైకాపా నాయకులు,పెద్దిరెడ్డి కుటుంబం ఈ పనిచేశారని పదేపదే ఆరోపించడం దురదృష్టకరమన్నారు.ప్రజాస్వామ్యం లో తప్పులు చేసిన వారికి శిక్ష తప్పదని అయితే ఏదో జరిగిపోతుందని ఊహించుకొని టిడిపి నాయకులు ఇష్టానుసారం మాట్లాడుతున్నారని,ఇది సరైన పద్ధతి కాదని హితవు పలికారు.ఈ ఘటనపై ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి సైతం ఇందుకు కారకులైన వారిని శిక్షించాలని సందేశం పంపారని గుర్తు చేశారు. గతంలో టిడిపి నాయకులు సైతం అనేక అవకతవకలకు పాల్పడ్డారనే ఆయన గుర్తు చేశారు.ప్రస్తుతం టిడిపి ఉమ్మడి ప్రభుత్వం అధికారంలో ఉందని,ఆధారాలతో సహా దోషులను గుర్తించి శిక్ష విధించాలని కోరారు. ఇప్పటికైనా టిడిపి నాయకులు వాస్తవాలు గ్రహించాలని,వైకాపా నాయకుల పై ఆరోపణలు చేయడం మానుకోవాలన్నారు.

# రోడ్లు, డ్రైనేజీ పనులు పునః ప్రారంభించాలి

## పులివెందుల-కడప ప్రధాన రోడ్లను పరిశీలించిన తులసిరెడ్డి



వేంపల్లె మేజర్ న్యూస్: గత ప్రభుత్వంలో ప్రారంభమై అర్ధాంతరంగా నిలిచిపోయిన రోడ్లు, అండర్ డ్రైనేజీ పనులను రాష్ట్ర ప్రభుత్వం పునః ప్రారంభించాలని కాంగ్రెస్ సీనియర్ నేత డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి విజ్ఞప్తి చేశారు. సోమవారం కాంగ్రెస్, ఆప్, సిపిఐ నాయకులతో కలిసి వేంపల్లె పట్టణంలోని కడప-పులివెందుల ప్రధాన రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను ఆయన పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ రూ. 47.08 కోట్ల వ్యయంతో దాదాపు 3.8 కిమీ మేర గతేడాది జూన్ మాసంలో రోడ్ల విస్తరణ, ఆధునీకరణ, అండర్ డ్రైనేజీ పనులు ప్రారంభమైనట్లు తెలిపారు. రూ. 8.49 కోట్ల మేరకు పనులు జరిగాయి.. చేసిన పనులకు బిల్లులు రాక కాంట్రాక్టర్ పనులను నిలిపివేశారన్నారు. వేంపల్లె పంచాయతీ పరిధిలోని రాయచోటి రోడ్డుకు రూ. 1.35కోట్ల వ్యయంతో పనులు మంజూరైనట్లు చెప్పారు. అందుకు రూ.27లక్షల మేర పనులు జరిగాయి.. బిల్లులు పెండింగ్లో ఉన్నాయన్నారు. ఈ రోడ్లు పట్టణంలో ప్రధాన రహదారులని, దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన చెందారు. అర్ధాంతరంగా పనులు నిలిచిన కారణంగా దుమ్ము ధూళి, శ్వాస కోశ వ్యాధులు, చర్మవ్యాధి, వివిధ వ్యాధులతో ప్రజలు సతమతం అవుతున్నారన్నారు. ప్రయాణికులు, వాహనదా రులు, స్కూళ్లకు వెళ్లే విద్యార్థులు అనేక రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొం టున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెండింగ్ బిల్లులు చెల్లించి, పనులు ప్రారంభించాలన్నారు. మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గమని నిర్లక్ష్యం చేయవద్దని, ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టి పెట్టాలని తులసిరెడ్డి అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయ కులు ధృవ, సుబ్రమణ్యం, రామకృష్ణ, చెన్నకేశవ, అమర్, ఉత్తన్న, సుబ్బరాయుడు, రవి, నాగరాజు, వేమయ్య, వెంకటేష్, వినయ్, మదార్, మాస్, సిపిఐ బ్రహ్మం, ఆప్ రహంతుల్లా పాల్గొన్నారు.

## జిల్లాలో సజావుగా ఇసుక పంపిణీ జరగాలి

### ఇసుక కమిటీ సమావేశంలో కలెక్టర్ శివశంకర్ లోతేటి



కడప కలెక్టరేట్ మేజర్ న్యూస్ రాష్ట్ర ప్రభు త్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ఇసుక పంపిణీ విధానం జిల్లాలో సజావుగా, సులభతరంగా అమలు చేయాలని కలెక్టర్ శివశంకర్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాలులో కలెక్టర్ శివశంకర్ లోతేటి అధ్యక్షతన జిల్లా స్థాయి ఇసుక కమిటీ (డీఎల్ఎస్ సి) సమావేశం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జరిగింది. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ తోపాటు జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, డిఆర్వో గంగాధర్ గౌడ్, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ ఏఎస్పీ వెంకట్రాముడు, డిటీసీ మీరా ప్రసాద్, మైన్స్ డిడి రవిచంద్ర హాజ రయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా ప్రవేశపెట్టిన నూతన ఉచిత ఇసుక విధానంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పారదర్శకంగా పంపిణీ జరగాలన్నారు. ఇసుక అక్రమ రవాణాను పూర్తి స్థాయిలో అరికట్టాలనీ, స్టాక్ పాయింట్ల వద్ద ఉన్న ఇసుక రేట్స్‌ను పారదర్శకంగా అమలు చేయాలన్నారు. ఉచిత ఇసుక పంపిణీ విధానంలో రాష్ట్ర ప్రభుత్వం ఇసుక నిర్వహణ చార్జీలను మాత్రమే తీసుకుం టోందని, ప్రజలపై ఎలాంటి పన్ను భారం మోపడం లేదన్నారు. ఎస్పీ హర్ష వర్ధన్‌రాజు మాట్లాడుతూ ఇసుక అక్రమ రవాణాకు ఏ మాత్రం అవకాశం లేకుండా ఎన్ఫోర్స్మెంట్ అధికా రులు గట్టి చర్యలు తీసు కున్నట్లు తెలిపారు. అన్ని స్టాకు పాయింట్లు, ఇసుక రీచుల వద్ద సీసీ కెమెరాల ద్వారా నిఘా పర్యవే క్షణను అమలు చేయా లన్నారు. ఈ కార్యక్రమంలో డిపివో ప్రభాకర్ రెడ్డి, ఆయా రెవెన్యూ డివిజన్ల నుండి ఆర్డీవోలు, డిఎస్పీలు, సంబందిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మంత్రి చొరవతో తాగునీటి సమస్య పరిష్కారం



రామాపురం మేజర్ న్యూస్: మండలం రాచపల్లి గ్రామం, గంగనేరులో గత కొంతకాలంగా తాగునీటి సమస్యతో గ్రామస్తులు ఇబ్బంది పడుతుండడంతో గ్రామస్తులు ఈ విషయాన్ని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించిన మంత్రి ప్రత్యేక నిధుల తో ఆ గ్రామానికి బోరు వేయించడం జరిగింది. మంత్రి రాంప్రసాద్ రెడ్డి సోదరులు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకుడు, డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి సోమవారం ఆయన రామాపురం మండలం పర్యటనలో భాగంగా గంగనేరులో తాగునీటి కోసం ఏర్పాటుచేసిన బోరు వద్ద కొబ్బరికాయ కొట్టి బోర్‌ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో మొదటి విడత నీటి సమస్య అధికంగా ఉన్న గ్రామాలను గుర్తించి ఆ గ్రామాలకు మంత్రి చొరవతో నియోజకవర్గ వ్యాప్తంగా బోర్లు వేయించి నీటి ఎద్దడిని పరిష్కారం చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. తెదేపా అధికారంలోకి వచ్చినప్పుడు నుంచి నియోజక వర్గానికి చెందిన డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి సోదరుడు మంత్రిగా ఉండడంతో నియోజక వర్గానికి ప్రత్యేక నిధులు తీసుకువచ్చి గ్రామాలను మౌలిక సదుపాయాలు, అభివృద్ధి కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్మిక సంక్షేమ బోర్డు పునరుద్ధరించండి

### మాజీ ఎమ్మెల్సీ బిటెక్ రవికి వినతిపత్రం



వేంపల్లె మేజర్ న్యూస్: భవన నిర్మాణ కార్మికులకు సంబంధించిన సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు బల్లారపు రామాంజ నేయులు కోరారు. ఈమేరకు సోమవారం పులివెందుల టిడిపి కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డికి వినతిపత్రం అంద జేశారు. ఎన్నికల ముందు టిడిపి కూటమి ప్రభుత్వం వచ్చాక భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం ఏర్పాటైన బోర్డును పునరుద్ధరిస్తామని మేనిఫెస్టోలో సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ హామీ ఇచ్చారన్నారు. ఈ విషయాన్ని వారి దృష్టికి తీసుకెళ్లి తమ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని బిటెక్ రవికి విన్నవించారన్నారు. స్పందించిన ఆయన ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు. బోర్డుకు సంబంధించి కార్మిక గుర్తింపు కార్డులు, దారి మళ్లిన నిధులు, పెండింగ్ క్లయిమ్స్ సమస్యల పరిష్కారం కోసం ఐదేళ్లుగా పోరాటఉద్యమాలు చేసినప్పటికీ గత ప్రభుత్వం స్పందించలేదన్నారు. కార్యక్రమంలో నాగేశ్వరరావు, బాలాజీ, బుజ్జి, కిట్టయ్య, శ్రీను పాల్గొన్నారు.

## ప్రయాణికులకు సదుపాయాలు కల్పించడమే లక్ష్యం

### రైల్వే స్టేషన్ డెవలప్‌మెంట్ కమిటీ వెల్లడి



కలికిరి మేజర్ న్యూస్: రైల్వేలో ప్రయాణించే ప్రయాణికుల యొక్క సౌకర్యాలను కల్పించడమే ప్రధాన లక్ష్యంగా డెవలప్మెంట్ కమిటీ పని చేస్తుందని రైల్వే డెవలప్మెంట్ కమిటీ నిర్ణయించింది. సోమవారం రైల్వే డిపార్ట్మెంట్ కమిటీ సమావేశాన్ని రైల్వే స్టేషన్లో సమావేశమై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులు, సదుపాయాల గురించి చర్చించారు. సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళతామని అధికారులు చెప్పడం జరిగింది. రైల్వే స్టేషన్‌కుపోవు దారిలో ఆర్చ్ లేకపోవడంతో చాలా మంది దారి తెలియక ఇబ్బంది పడుతున్నారని అధికారుల దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. స్టేషన్లో మరుగుదొడ్ల నిర్మాణం, తాగునీటిపై ఆరా తీసినట్లు తెలిపారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, మహేష్, ఆలకుంట గణేష్, నరేష్, మూర్తి, రైల్వేస్టేషన్ అధికారులు, మనోజ్‌కుమార్ దీపక్ కుమార్,నాగరాజు, ఆంజనేయులు, ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ పులుల దినోత్సవం

### ఎఫ్ఆర్ఓ రఘునాథరెడ్డి



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ సోమవారం ప్రపంచ పులుల దినోత్సవం సందర్భంగా టేకూరిపేట బీట్ పోరుమామిల్ల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, జూనియర్ కళాశాలలో పోరుమామిల్ల రేంజ్ అధికారి రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. విద్యార్థులచే జాతీయ జంతువు “పులి” గురించి నిర్వహించిన వక్తృత్వ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురికి మొదటి ద్వితీయ తృతీయ బహుమతులు అందజేశారు. పోటీలో పాల్గొన్న విద్యార్థుల అందరికీ కూడా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ అధికారి రమణ, బీట్ అధికారులు కరుణాకర్, కిషోర్, ప్రతాప్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు, కేజీబీవీస్పెషల్ ఆఫీసర్ నాగమల్లేశ్వరి, టీచర్లు రెడ్డెమ్మ, భాగ్యలక్ష్మి, జాహిదా బేగం, నసీమాబేగం సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు హాజరుకాని అధికారులు



చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండ లం రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం ప్రజలకు చాలా ఇబ్బంది కలిగిస్తుం దని ప్రతి సోమవారము అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 10.30 గంటలకు కూడా ఎవరూ హాజరు కాలేదు ప్రజలు తమ సమస్యలు విన్నవించుకోవడానికి మండల తాసిల్దార్ కార్యాలయ ము ఒక వేదికగా ఉపయోగపడుతుంది అలాంటి కార్యాలయంలోనే జరిగే కార్యక్రమానికి అధికారులు హాజరు కాలేదని ఇది ఎంతవరకు సమంజసం అని మండల ప్రజలు తీవ్రస్థాయిలో విమర్శిస్తున్నారు ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారుల అశ్రద్ధ పట్ల తక్షణమే జిల్లా స్థాయి ఉన్నత అధికారులు స్పందించి ప్రతి సోమవారము మండల స్థాయిలో తాసిల్దారి కార్యాలయంలో ఏర్పాటు చేసే గ్రీవెన్స్ కార్యక్రమాన్ని కచ్చితంగా జరిగేటట్లు చూడాలని ప్రజలు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

## పీలేరు ఎమ్మెల్యేని కలిసిన మదనపల్లి తెదేపా నాయకులు



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : పీలేరు ఎమ్మెల్యే, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డిని మదనపల్లి పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు డ్యాన్స్ రెడ్డెప్ప, యర్రబల్లి వెంకటరమణారెడ్డి, తమ్మిశెట్టి రామకృష్ణ,నాయి బ్రాహ్మణ సాధికార కమిటీ నాయకులు మంగళ ప్రభాకర్, విక్రమ్ మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం కలికిరిలో గంగ జాతరను పురస్కరించుకొని ఎమ్మెల్యే నివాసం వద్ద కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయాల్లో నల్లారి ఫ్యామిలీకి ప్రత్యేక గుర్తింపు ఉందని,రాష్ట్ర,జాతీయ రాజకీయాల్లో తమదైన ముద్ర వేస్తున్నారన్నారు. నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పీలేరు నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు.నల్లారి కిషోర్ కుమార్ రెడ్డిది ఎంతో ఆప్యాయంగా పలకరించే మనస్తత్వం అన్నారు. రాజకీయాల్లో ఎంతో హుందాతనం కలిగిన నేత అని కితాబుచ్చారు. మదన పల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా అభి వృద్ధి చేస్తారని వారు స్పష్టం చేశారు. తనను కలవడానికి మదనపల్లి నాయకుల రావడం పట్ల నల్లారి కిషోర్‌రెడ్డి ఆనందం వ్యక్తం చేసి,పార్టీ గెలుపు కోసం కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

# పేదల ఇళ్ల స్థలాలను మింగేశారు

మొదటిపేజీ తరువాయి



**మంత్రి చొరవ చూపి న్యాయం చేయాలని బాధితులు విజ్ఞప్తి :**

రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి నుండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రవ్వల గుట్టలో నాలుగవ తరగతి ఉద్యోగులకు ఇచ్చిన ఇంటి స్థలాలను అక్రమించిన వారిపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు. ప్రభుత్వం మాకు ఇచ్చిన ఇంటి పట్టాలను బసిరెడ్డి, హరినాధరెడ్డి అనే వ్యక్తులు నేరే వ్యక్తులకు అమ్ముకుని సొమ్ము చేసుకున్నారని వాపోయారు. ఇదేమిటని ప్రశ్నిస్తే మాపై దాడులకు దిగుతున్నారని బాధితులు మంత్రికి తెలియజేశారు

**మామూళ్ల మత్తులో రెవెన్యూ సిబ్బంది :**

డబ్బులు ఇస్తే ఏ భూమినైనా నీ పేరుతో రికార్డులు సృష్టించి మీకు అప్పగిస్తామని కొంత మంది బ్రోకర్లు అందిన కాడికి దోచుకుంటున్నారు. వారికి రెవెన్యూ సిబ్బంది కూడా వత్తాసు పలుకుతూ ఇచ్చిన కాడికి తీసుకుంటూ చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని పలువురు అంటున్నారు. ఈ విషయాలు ఉన్నతాధికారులకు తెలుసో తెలియదు కానీ రెవెన్యూ కింది స్థాయి సిబ్బంది మాత్రం లక్షలు సంపాదిస్తున్నారనేది జగమెరిగిన సత్యం. సర్వే నెంబరు 592-1, 592-2 లలో 70 మంది ఇంటి పట్టాలు పొందిన నాలుగవ తరగతి ఉద్యోగుల స్థలాలు బసిరెడ్డి, హరినాధ రెడ్డిలు ఆక్రమంగా, దౌర్జన్యంగా, బెదిరించి వేరే వ్యక్తులకు అమ్మి సొమ్ము చేసు కుంటే రెవెన్యూ అధికారులకు కానీ, సిబ్బందికి కానీ తెలియదా అని బాధితులు ప్రశ్నిస్తున్నారు. ఈ ఆక్ర మాలపై పలు సార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా కూడా పట్టించుకోలేదని బాధితులు వాపోయారు. మా స్థలంలో నిర్మాణాలు చేపడితే రెవెన్యూ అధికారులు కానీ, సిబ్బందికానీ వెంటనే అక్కడికి చేరుకుని ఈ స్థలం పెండింగ్లో ఉంది నిర్మాణాలు ఆపాలని చెబుతున్నారు. మా స్థలంలో వేరే వ్యక్తులు నిర్మాణాలు చేపడితే రెవెన్యూ అధికారులకు మాత్రం తెలియదు. ఇదేక్కడి న్యాయం అని బాధితులు వాపోతున్నారు..

**నేడు రవ్వల గుట్టలో సర్వేయర్ విచారణ :**

గ్రీవెన్స్ సెల్లో వచ్చిన ఫిర్యాదు మేరకు మంగళవారం నాడు రెవెన్యూ అధికారులు, సర్వేయర్ విచారించి ఇంటి స్థలాలను సర్వే చేసి బాధితులకు న్యాయం చేస్తారని విఆర్వో తెలిపారు. ఆక్రమంగా నిర్మించిన ఇంటి నిర్మాణాలను తొలగిస్తామని తెలిపారు. రవ్వల గుట్ట విషయంలో చాలా ఫిర్యాదులు వచ్చాయని రెవెన్యూ అధికారులు నిగ్గు తేల్చి నిజమైన బాధితులకు న్యాయం చేస్తామని తెలిపారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం వడ్డించాలి

## గట్టులో సామాజిక సేవ దినోత్సవం



బి. కొత్తకోట, మేజర్న్యూస్ : విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన భోజనం వడ్డించాలని గట్టు గ్రామ టీడీపీ మహిళా నాయకురాలు అనసూయమ్మ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు శిక్ష సప్తాహ్ దినోత్సవ కార్యక్రమంలో భాగంగా వారం రోజులు ప్రభుత్వ పాఠశాలలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. సోమవారం బి. కొత్తకోట మండలం గట్టు జడ్పీ హైస్కూల్లో (శుభదిన్ భోజన్) సామాజిక సేవా దినోత్సవంలో భాగంగా టీడీపీ నాయకురాలు అనసూయమ్మ ఆధ్వర్యంలో విద్యార్థులకు భోజనం, స్వీట్స్, అరటి పండ్లు, అందించి, సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ గట్టు గ్రామ కమిటీ అధ్యక్షులు రెడ్డన్న, యువ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, నర్మదా, ఉపాధ్యాయులు, టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మహాదేవపల్లి ఉన్నత పాఠశాలలో శుభదిన భోజనం



చక్రాయపేట మేజర్న్యూస్ : శిక్షా సప్తహ్ చివరిరోజు కార్యక్రమంలో భాగంగా మహాదేవపల్లి ఉన్నత పాఠశాలలోని సోమవారం 300 మంది విద్యా ర్థులకు, ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు, దాత అయిన మహాదేవపల్లి గ్రామం, పులివెందుల నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ బిసి నాయకుడు క్రిష్ణగిరి రమేష్ శుభదిన భోజనం లో భాగంగా పాయసం ఏర్పాటు చేయడం జరిగింది, ఈ సందర్భంగా ఆయనని మండల విద్యాశాఖధికారి టి రవి కుమార్, ఉపాధ్యాయులు అభినందించడం జరిగింది. ఇది మంచి కార్యక్రమం అని అన్నారు, ఇది ఎంతో మందికి ఆదర్శం కావాలన్నారు, దాతలు ముందుకు వచ్చి విద్యార్థులకు క్రమంగా శుభదిన్ భోజనాలు ఏర్పాటు చేయాలని కోరారు.

# హనుమంతరావు,మనోజ్ కుమారులకు గురు పురస్కారం



చక్రాయపేట మేజర్న్యూస్ :కడప జిల్లా బద్వేలుకు చెందిన ప్రముఖ సాహితీవేత్త, భారత రాష్ట్రపతి అవార్డు గ్రహీత, మహా కవయిత్రి మొల్ల సాహితీ పీఠం వ్యవస్థాపక అధ్యక్షులు విద్వాన్, డాక్టర్ గానుగపెంట హనుమంతరావు, ప్రధాన కార్యదర్శి జివి మనోజ్ కుమార్లను గండి వీరాంజనేయ క్షేత్రంలో సోమవారం గురు పురస్కారాలతో సత్కరించారు. సోమవారం అఖిల భారతీయ బ్రాహ్మణ మహా సంఘం స్థానిక శ్రీ వాసవి నిత్యాన్నదాన సత్రంలో జరిగిన సభలో గురుపురస్కారాలను సంఘ రాష్ట్ర అధ్యక్షులు ఇంద్రకంటి ప్రసాద శర్మ సిద్ధాంతి, రాష్ట్ర కోశాధికారి అసుండి హనుమాన్ శాస్త్రి, ప్రముఖ పంచాంగ కర్త బుట్టే వీరభద్ర దైవజ్ఞ సిద్ధాంతి, సంస్కృత పండితులు పిజిటీవీ రంగాచార్యులు , విద్యావేత్త చంద్రశేఖర్ కల్కూర తదితరులు శాలువ, జ్ఞాపిక, పారితోషికముతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్ష కోశాధికారులు ప్రసాద్ శర్మ ,హనుమాన్ శాస్త్రి మాట్లాడుతూ విద్యా ,సాహిత్య రంగాలలో దశాబ్దాలుగా విలువైన సేవలను అందించినందుకు హనుమంతరావు, మనోజ్ కుమార్లను సంఘటిత సాహిత్య శిరోమణి సాహిత్య సేవారత్న బిరుదులతో సత్కరిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉభయ రాష్ట్రాల పంచాంగ కర్తలు, జ్యోతిష వాస్తు పండితులు, బ్రాహ్మణ సంఘ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 15 నుండి నారి శక్తి పథకం పథకం కింద మహిళలకు ప్రత్యేక రుణాలు మంజూరు



పుల్లంపేట, మేజర్న్యూస్: అన్నమయ్య, కడప జిల్లాలలో ఆగస్టు 15 నుండి నారి శక్తి పథకం కింద మహిళలకు ప్రత్యేక రుణాలను మంజూరు చేస్తున్నామని అన్నమయ్య, కడప జిల్లాలో రీజనల్ హెడ్ లక్ష్మీప్రసన్న తెలిపారు. ఆమె సోమవారం అన్నమయ్య జిల్లాలోని పలు బ్యాంకులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్నమయ్య కడప జిల్లాలలో పలువురు బ్యాంక్ అధికారులు బ్యాంకు మేనేజర్లు బదిలీ అయ్యి కొత్తవారు వచ్చారని వారి పనితీరు వారికున్న సమస్యలను పరిశీలించడానికి వచ్చానని అన్నారు. ఈ సందర్భంగా బ్యాంకులో మాట్లాడుతూ నారి శక్తి పథకం కింద స్వయం సహాయక సంఘాల మహిళలకు లక్ష నుండి 10లక్షల రూపాయలు అలాగే అగ్రికల్చర్ అగ్రికల్చర్ అగ్రికల్చర్ కింద లక్ష నుండి రూ.2 లక్షల రుణాలు మంజూరు చేస్తున్నామని వీటికి తక్కువ అతి తక్కువ వడ్డీ ఉంటుందని ఆ వడ్డీ సైతం ప్రభుత్వమే చెల్లిస్తుందని అన్నారు. అలాగే యూనియన్ బ్యాంకులో మిగతా బ్యాంకులు కంటే స్వయం సహాయక సంఘాలకు రుణాలకు ప్రాసె సింగ్ ఫీజు వడ్డీ తక్కువగా ఉంటుందని దీనిని స్వయం సహాయ సంఘాలు మహిళలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అన్నమయ్య జిల్లాలో 420 మందికి కడప జిల్లాలో 500 మంది మహిళలకుఈ రుణాలు మంజూరు చేస్తున్నామన్నారు. పుల్లంపేట యూనియన్ బ్యాంక్ అధికారినిగా హరిణి బాధ్యతలు చేపట్టిందని అన్నారు.అలాగే యూనియన్ బ్యాంకు లో బంగారం మీద తక్కువ ప్రాసెసింగ్ చార్జీలు అన్ని రకాల రుణాలు మీద తక్కువ ప్రాసెసగ్ చార్జీలు తక్కువ వడ్డీ ఉందని దీనిని ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# దాతల దాతృత్వం గొప్పది

## సమాజ భాగస్వామ్యంతో విద్యార్థులకు తిథి భోజనం

## ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి వెల్లడి




రాయచోటి, మేజర్న్యూస్: ఇండ్లలో నిర్వహించుకునే పండుగలు, వార్షికోత్సవాలు, పుట్టినరోజులు వంటి శుభకార్యాల సందర్భంగా సమాజంలోని దాతల సహకారంతో విద్యార్థులకు తిథి భోజనం అందిస్తున్నామని ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి తెలిపారు. సంబేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శిక్షాసప్తాహ వారోత్సవాల ముగింపు సందర్భంగా సోమవారం విద్యార్థులందరికీ తిథి భోజనం ఏర్పాటు చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు జయరాం నాయక్ తన మనవడు మితాన్స్ ఆయాన్ నాయక్ పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులందరికీ రుచికరమైన భోజనంతోపాటు అరటిపండు, చీనీ కాయలను అందజేయడం జరిగిందన్నారు. కాబట్టి దాతలు దయతో ప్రతిఫలం ఏమి ఆశించకుండా విద్యార్థులకు మంచి పోషకాహారాన్ని అందించడంలోనే వారి దాతృత్వపు నిజమైన స్ఫూర్తి దాగి ఉందనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలన్నారు. వారి మంచితనాన్ని విద్యార్థులందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. దయార్థ హృదయంతో తెలియని వ్యక్తికి సహాయం చేయడం, ఎదురైన వ్యక్తికి చిరునవ్వు అందించడం వంటి చిన్న చిన్న పనుల వలన సమాజంలో పెద్ద మార్పు వస్తుందన్నారు. దాతలు విద్యార్థుల తిథి భోజనం కోసం పూర్తి భోజనం కానీ, లేకపోయినట్లయితే చికెన్, స్వీట్లు, పండ్లు, మొలకలు మొదలైన ఆహార పదార్థాలను కానీ అందించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రెడ్డయ్య రెడ్డి, శంకరయ్య, రవిశంకర్, మాబు హుస్సేన్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలను పరిష్కరించాలి

## పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంలో అశ్రద్ధ చూపరాదు

## జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



రాయచోటి, మేజర్న్యూస్: ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో స్వీకరించిన అర్జీలను నాణ్యతే ప్రామాణికంగా సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ హాలు నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్తో పాటు జేసి ఆదర్శ్ రాజేంద్రన్, డిఆర్వో సత్యనారా యణలు ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో అందిన అర్జీలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రజలు ఇచ్చిన అర్జీలోని అంశంపై దృష్టి పెట్టాలన్నారు. సమస్యను సావధానంగా వినాలన్నారు.క్షేత్రస్థాయిలో పర్యటించి వాస్తవాలను పరిశీలించి, వివాదాలకు సంబంధించి ఇరువురిని విచారణ చేసి నాణ్యతగా పరిష్కరించాలన్నారు. ఈ విధంగా 60 శాతం సమస్యలను మన పరిధిలో పరిష్కరించవచ్చునని తెలిపారు. మిగిలిన 40 శాతం కమిషనరేట్ల స్థాయి, ప్రభుత్వ పరిధిలో ఉంటాయి. అలాంటి వాటిపై వెంటనే చర్యలు తీసుకొని ఉన్నత స్థాయికి నివేదించాలి. ఇవికాక కోర్టు పరిధిలోనివి వ్యక్తిగత కారణాలు, ఇతరత్రా విషయాలకు సంబంధించినవి వారితో మాట్లాడి సరైన ఎండార్స్మెంట్ ఇవ్వాలి. అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఏ పరిధిలోకి వెళ్లకుండా నిర్ణీత కాల వ్యవధిలోపు నాణ్యతగా పరిష్కరించాలన్నారు. పెండింగ్ దరఖాస్తులు రీఓపెనింగ్.. లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. అనంతరం అర్జీదారులనుండి వారు అర్జీలను స్వీకరించారు.

# వైద్యసిబ్బందికి వీడ్కోలు సమావేశం



మైదుకూరు, మేజర్‌న్యూస్ : మైదుకూరు ప్రభుత్వ ఆసుపత్రిలో బదిలీపై వెళ్తున్న వైద్యురాలు రీనా సింధూర, సిస్టర్స్ లలిత, తాజ్‌లకు సోమవారం ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ప్రధాన వైద్యులు కరిముల్లా అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలువురు వైద్యులు, సిబ&్బంది వారు చేసిన సేవలను గుర్తుచేశారు. వైద్యశాలకు వచ్చే రోగులకు వైద్యం చేయడంలో ముందుండి సేవలు చేశారని వారు వృత్తి రిత్యా బదిలీపై వెళ్తున్న తరుణంలో తోటివారు జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. డాక్టర్ కరిముల్లా మాట్లాడుతూ వైద్యురాలు రీనా చిన్న వయస్సులో వైద్యవృత్తి చేపట్టడం వైద్యసేవలు అందిండంలో ఆమె పాత్ర ఎనలేని కృషి చేసిందన్నార. సిస్టర్లను కూడా ఆయన అభినందించి ఇక్కడ చేసిన సేవలులాగా బదిలీ ప్రాంతంలో కూడా మన్ననలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, నాగయ్య, శివకుమార్, పవన్‌కుమార్, లలిత, జ్యోత్స్నరెడ్డి, హెడ్‌సిస్టర్ ప్రవీణ వనిత, టెక్నిషియన్ గంగాధర, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మైదుకూరులో మధ్యాహ్న భోజన పథకం ప్రారంభం



మైదుకూరు, మేజర్‌న్యూస్ : పట్టణంలోని బాలశివ బాలికల పాఠశాలలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మిడ్ డే మీల్స్ పథకం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జగనన్న గోరుముద్ద పథకాన్ని పేరు మార్చి డొక్కా సీతమ్మ మధ్యాహ్న పథకంగా మార్చి అములు చేస్తున్నారు. సోమవారం మైదుకూరు నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ కన్వీనర్ మాచునూరు సుబ్బరాయుడు అతిథి భోజనానికి సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పంట పొలాలు పరిశీలన



కమలాపురం, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని కోగటం గ్రామంలో పంట పొలాలను పరిశీలించిన మండల వ్యవసాయ అధికారి ఎం సరస్వతి, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాభావ పరిస్థితులు ఉన్నాయని పంటలు బెట్టుకు గురికావడం జరుగుతుందని అన్నారు, బెట్టుపరిస్థితిని తట్టుకునేందుకు లీటరు నీటికి 20 గ్రాముల ఏరియా లేదా 5 గ్రాములు 19-19-19 లేదా పంట పూత దశలో ఉన్నట్లయితే 13-0-45. 10 గ్రాముల చొప్పున పిచికారి చేసుకుంటే బెట్టు నుండి కాపాడుకోవచ్చు నని తెలిపారు, మినుము పంటలో రసం పీల్చు పురుగుల నివారణకు ఇమిడి క్లోప్రిడ్ 0.4. మి .ల్లి మరియు పొటాషియం నైట్రేట్ 10 గ్రాము లు లీటరు నీటికి కలిపి పిచ్చుకారి చేయాలని రైతులకు తెలిపారు, పత్తి పంటలో రసం పీల్చు పురుగుల నివారణకు ప్రో ఫ్రీ నో పాస్ 2 మి .ల్లి లేదా డై ఫన్ దియు రన్ 1.25 గ్రాములు లీటరు నీటిలో కలిపి పిచ్చుకారి చేయవలెనని అన్నారు..

# శ్రీ సాయిలో ఎంటర్ ప్రెన్యూర్ షిప్ పై అవగాహన సదస్సు



రాయచోటి, మేజర్‌న్యూస్ : అన్నమయ్య జిల్లా రాయచోటిలోని శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో మొదటి సంవత్సరం ఇంజనీరింగ్ విద్యార్థినీ, విద్యార్థుల ఇండక్షన్ తరగతుల నిర్వహణలో భాగంగా ఎంటర్ ప్రెన్యూర్ షిప్ అంశంపై అవగాహన తరగతులను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని శ్రీ సాయి విద్యాసంస్థల కరస్పాండెంట్ కే.పీ. ఎ సుబ్బయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా కళాశాలలో విద్యను అభ్యసించిన ఎంతో మంది విద్యార్థులు యూనివర్సిటీ స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించి వివిధ రంగాల్లో ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డారని తెలిపారు. కావున విద్యార్థిని విద్యార్థులు మొదటి సంవత్సరం నుండే కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించుకొని, ఇంటి నుంచి ప్రాజెక్ట్ కంప్లీట్ చేసి ఆదాయ వనరులు మెరుగుపరుచుకోవాలన్నారు. ప్రపంచానికి నీవు పరిచయం చేసుకోవాలంటే నీ ఆలోచనలకు పదును పెట్టి నీ అవసరం ప్రపంచానికి సంస్థలకు ఉన్నదని నిరూపించుకోవాలంటే ముందుగా నీలో స్కిల్స్ పెంచుకోవాలన్నారు. యువత ఆలోచన పెంచుకొని, టెక్నాలజీకి యువత బానిస కాకుండా టెక్నాలజీని ఉపయోగించుకుని సంకల్ప బలంతో అభివృద్ధి పథం వైపు పయనించాలని అభిప్రాయపడ్డారు. ఇంజనీరింగ్ కళాశాలలో నైపుణ్యమైన విద్యను అందించడానికి నాక్ మరియు అటానమస్ హోదా గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేశామన్నారు. అర్హత సాధించిన విద్యార్థిని విద్యార్థులకు 100 శాతం ఉద్యోగ భరోసా కల్పిస్తున్నామని వివరించారు. కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఇంటర్నిప్ ప్రాజెక్ట్స్, కమ్యూనికేషన్ ప్రాజెక్ట్స్ మరియు సోష ల్ నెట్ వర్కింగ్‌కు సరైన రీతిలో ఉపయోగించుకుని అవకాశాలను అందిపుచ్చుకో వాలని తెలియజేశారు. భారతదేశంలో యువత శాతం అధికమని అందుకు ఇంక్లూసివ్ ఎడ్యుకేషన్ ద్వారా మన భారత దేశ అభివృద్ధి సాధ్యమని అభిప్రాయపడ్డారు. ఉద్యోగ సాధనే ధ్యేయం కాకుండా, అంకుర సంస్థలు స్థాపించి ఉద్యోగ అవకాశాల సృష్టికి ప్రయత్నం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బాలాజీ, వివిధ విభాగాధిపతులు, అంకుర సంస్థ కోఆర్డినేటర్ ఖలీల్ మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

## దస్త్రాల దహనం కేసులో ప్రభుత్వం చర్యలు

మొదటిపేజీ తరువాయి



మరి కొంతమందిని అరెస్టు చేసే అవకాశాలు ఉన్నాయని ఇదివరకే రెవెన్యూ ఛీఫ్ సిసోడియా ప్రకటించిన సంగతి విదితమే. ఈ క్రమంలో ఆర్డీఓలు, సీనియర్ అసిస్టెంట్ సస్పెండ్ కావడంపై పలు అధికారుల్లో అనిశ్చితి నెలకొంది. కొందరి కబ్జా కోరులైనటువంటి నాయకులు, అవినీతి అధికారుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి.

# జిల్లాకు విచ్చేసిన కర్నూలు రేంజ్ డిఐజి



రాయచోటి మేజర్ న్యూస్: అన్నమయ్య జిల్లా పోలీసు కార్యాలయానికి సోమవారం కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్ విచ్చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ స్వాగతం పలికారు. కర్నూలు రెంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ స్థానిక ఆర్ %డ% బి గెస్ట్ హౌస్‌లో జిల్లా ఎస్పీ పూలమొక్కను అందించి ఘన స్వాగతం పలికారు. అనంతరం డిఐజి జిల్లా పోలీసు కార్యాలయాన్ని సందర్శించారు. ఈ క్రమంలో ముందుగా జిల్లా ఆర్మ్డ్ పోలీస్ సిబ్బంది డిఐజికి గౌరవ వందనం సమర్పించారు.

# వృద్ధునిపై కత్తితో దాడి

## ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి



నండలూరు మేజర్‌న్యూస్: మండల పరిది లోనిఎర్ర చెరువుపల్లి గ్రామంలో ఆదివారం రాత్రి ఇరుగుపొరుగు వారు మధ్య గొడవలు తో హత్య జరిగింది స్థానికంగా సాతుపల్లి వెంకటరెడ్డి తన పెంపుడు కోడి కనిపించడం లేదని వీధి ఎంపటి తిరుగుతూ ఎతగడం సాగినది దానిని దొంగలించినారని వదిలి పెట్టనని తిట్టడం జరిగింది పొరుగున ఉండే నాగ ప్రతాప్ రెడ్డి ఆగ్రహించి మంచితనంగా ఇంటి దగ్గరికి రమ్మని మీ కోడి మా ఇంట్లోనే ఉంది అని నమ్మబలికి నైట్ 7:30 గంటల సమయంలో లైట్లు కరెంటు ఆఫ్ చేసి అతనిని విచక్షణ రహితంగా నరకడం జరిగింది తదుపరి నాగా ప్రతాప్ రెడ్డి తలుపులు మూసి వీధి ఎమ్మటి తిరుగుతూ సత్తుపల్లి వెంకటరెడ్డి మా ఇంటి ఆవరణంలో చంపి వేసినాను మీరు పై తీసుకెళ్లండి అని ఇరుగుపొరుగు వారికి తెలుపుతూ అక్కడ నుంచి వెళ్లి పోయినాడు గ్రామంలో స్థానికులు ఇంటికి వెళ్లేసరికి రక్త మడుగు వెంకటరెడ్డి ఉన్నారు. తన బంధువులు రాజంపేటకు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లగా అక్కడి నుంచి మెరు గైన వైద్య కె కోసం తిరుపతికి వెళ్లవలసిందిగా అక్కడ డాక్టర్లు సూచించినారు ఈ దినం సోమవారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో వెంకటరెడ్డి మృతి చెందినట్లు వైద్యులు తెలిపినారు దీని మీదట గ్రామములో ఒక ఉత్కంఠ ఏర్పడినది స్థానిక పోలీసులు వచ్చి విచారించినారు ప్రస్తుత సమయాల్లో నాగ ప్రతాపరెడ్డి పరార్‌లో ఉన్నట్లు నందలూరు ఎస్సై తెలిపినారు.

# శ్రావణ మాస మహోత్సవాలకు బిటెక్ రవికి ఆహ్వానం

## ఆహ్వానాన్ని అందించిన గండి క్షేత్ర సిబ్బంది



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్: చక్రాయ పేట మండలం గండి క్షేత్రంలో రాబోవు నెలశ్రావణమాస మహోత్సవానికి పులివెందుల ఇన్చార్జి బీటెక్ రవీంద్రనాథ్ రెడ్డిని గండి క్షేత్ర సిబ్బంది ఆహ్వానించడం జరిగినది. గండి క్షేత్ర సిబ్బంది ముందుగా బీటెక్ రవిని మర్యాదపూర్వకంగా కలిసి దుశాల్వాతో సత్కరించి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు .అనంతరం గండి క్షేత్రం దేవస్థానం ఈవో వెంకటసుబ్బయ్య ఆలయ ప్రధాన అర్చకులు కేసరి స్వామి వారి ఆధ్వర్యంలో శ్రావణ మాస మహోత్సవ పోస్టర్లను బీటెక్ రవీంద్రనాథ్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. గండి దేవస్థానం ఈవో వెంకటసుబ్బయ్య ఆలయ పురోహితులు కేసరి స్వామి పులివెందుల ఇన్చార్జి బీటెక్ రవీంద్రనాథ్ రెడ్డి ని పులివెందుల తెలుగుదేశం ఆఫీస్ నందు కలసి గండి శ్రావణమాస మహోత్సవానికి ఆహ్వానించడం జరిగినది. అలాగే గండిలో జరుగుతున్న దేవాలయ అభివృద్ధి పనులపై బీటెక్ రవీంద్రనాథ్ రెడ్డి తో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# గంజాయి విక్రేతలపై మెరుపుదాడులు

## 6.6 కిలోల గంజాయి స్వాధీనం.. నలుగురు నిందితులు అరెస్టు గంజాయి విక్రయిస్తే కఠిన చర్యలు ఎస్.పి హర్షవర్ధన్ రాజు హెచ్చరిక



కడప క్రైమ్, మేజర్‌న్యూస్: జిల్లా ఎస్.పి వి.హర్షవర్ధన్ రాజు పర్యవేక్షణలో ప్రత్యేక పోలీస్ బృందాలతో కూడిన డిస్ట్రిక్ట్ నార్కోటిక్స్ కంట్రోల్ సెల్ (డి.ఎన్.సి.సి) ఆధ్వర్యంలో సోమవారం జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో మెరుపు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 6.6 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని నలుగురు నిందితులను అరెస్టు చేశారు. జిల్లాలో గంజాయి విక్రయాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్.పి హెచ్చరించారు. ప్రజలు ఎక్కడైనా గంజాయికి సంబంధించిన సమాచారాన్ని 14500 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని జిల్లా ఎస్.పి సూచించారు. సమాచారమిచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడుతుందని ఎస్.పి తెలిపారు. గంజాయి నిర్మూలనలో ప్రజలు తమ వంతు సామాజిక బాధ్యత గా పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. చెన్నూరు పోలీస్ స్టేషన్ పరిధిలో డి.ఎస్.ఆర్ మిల్ సమీపంలో పుల్లయ్య అనే నిందితుణ్ణి అరెస్టు చేసి 3.5 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. అలాగే కడప వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో జనార్ధన్, ఓబులేసు అనే నిందితులను అరెస్టు చేసి 2 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. రిమ్స్ పోలీస్ స్టేషన్ పరిధి,లో జగదీశ్ అనే నిందితుణ్ణి అరెస్ట్ చేసి 1100 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. గంజాయి విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# విద్యార్థులకు తిథి భోజనం ఏర్పాటు



వేంపల్లె మేజర్‌న్యూస్: స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు తిథి భోజనం ఏర్పాటు చేసినట్లు హెచ్ఎం శివమునమ్మ తెలిపారు. సోమవారం శిక్ష సప్తాహ్ కార్యక్రమంలో భాగంగా 1979 వ సంవత్సరం 10వ తరగతి చదివిన పూర్వపు విద్యార్థులు, అదే పాఠశాలలో పనిచేసిన ఉపాధ్యాయురాలు కృష్ణవేణి కలసి విద్యార్థులకు తిథి భోజనం అందించారు. హెచ్ఎం మాట్లాడుతూ విద్యాభివృద్ధికి దాతలు ముందుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చిన దాతలను అభినందించారు. విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి చక్కని విద్యా ద్వారా ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. విద్యను లక్ష్యంతో చదివినప్పుడే మంచి ఫలితాలను సాధించవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో 10వ తరగతి పూర్వ విద్యార్థులు విశ్వనాథరెడ్డి, సత్యం, భాస్కర్, అబ్దుల్ అజీజ్ తదితర ఉపాధ్యాయులు, ఉపాధ్యాయునిలు విద్యార్థులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా నిందితులను అరెస్టు చేస్తాం

**నిందితుల కోసం అన్ని మూలలు వెతుకుతున్నాం..**
**టెక్నికల్ ఆధారాలు, ఎఫ్ఎస్ఎల్ రిపోర్టు కోసం వేసి ఉన్నాం..**
**అధికారులతో పాటు నాయకులను సైతం అరెస్టు చేస్తాం..**
**కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్ కుమార్ వెల్లడి....**



మదనపల్లె క్రైమ్ మెజర్ న్యూస్ : మదనపల్లె సబ్ కలెక్టరేట్ ఫైళ్ల కేసులో పకడ్బందీగా నిందితులను అరెస్టు చేస్తామని కర్నూల్ రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ స్పష్టం చేశారు. సోమవారం రాత్రి మదనపల్లి డి.ఎస్.పి ఆఫీ సులో డీఐజీ మీడియాతో మాట్లాడుతూ.. మదనపల్లె మాజీ ఎమ్మెల్యే నవాజ్ భాషా ఇంట్లో ఉండకూడని కొన్ని దస్త్రాలు స్వాధీనం చేసుకుని నవాజ్ బాషాపై ఒక కేసు నమోదు చేసామన్నారు. అనుమానితులను విచారించామే కానీ అదుపులో ఎవరూ లేరని చెప్పారు. ఫైళ్ల దగ్ధం ఘటనపై ఎఫ్ఎస్ఎల్ రిపోర్టు వస్తూనే 15 రోజుల్లో నిందితులను గుర్తించి అరెస్టు చేస్తామని తేల్చి చెప్పారు. ఈ కేసును అన్ని సాంకేతిక టెక్నాలజీల సహకారంతో పరిశోధిస్తున్నామని, సీసీటీవీ పుటేజిలను పరిశీలించాం. సెల్ టవర్ డంప్స్ తీసాము, 2000 పైగా ఫోన్ కాల్ డేటాను పరిశీలించాము. వాట్సాప్ కు సంబంధించిన ఐపిడి ఆర్ని కూడా పరిశీలించామన్నారు. వీటన్నిటిని ఆధారంగా అనుమానితుల ఇళ్లను సోదాచేసి విలువైన ఆధారాలు సేకరించామన్నారు. ఈ పరిశోధనకు ఉపయోగపడని ఫైళ్ళను కూడా స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. వీటిపై ఎనిమిది కొత్త కేసులు కూడా రిజిస్టర్ చేసామని డిఐజి పేర్కొన్నారు. పగడ్బందీగా దర్యాప్తు చేసి ఎఫ్ఎస్ఎల్ రిపోర్టు వచ్చాక నిందితులను నిర్ధారించుకుని అందర్నీ అరెస్టు చేస్తామని తెలిపారు. కాగా ఈ కేసులో ఇప్పటి వరకు 15 మంది అనుమానితులను విచారించాం. వారిలో స్థానిక రైస్ మిల్ మాధవరెడ్డి ఇంటిలో 500 దాకా ఇళ్ల స్థలాలు, భూముల డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకున్నామన్నామని ఆయన విచారణకు అందుబాటులో లేకుండా పరారీలో ఉన్నాడన్నారు. అలాగే హైదరాబాదులో శశికాంత్ ఇంట్లో మదనపల్లెకి చెందిన భూముల రికార్డులు కూడా దొరికాయని, మాజీ మంత్రి పిఎ తుకారం ఇంట్లో కూడా సోదాలు చేశామని తెలిపారు. తంబళ్లపల్లె ఎమ్మెల్యే ఇంట్లో ఫైళ్ళకోసం సోదాలు చేశామన్నారు. 15 టీములు ఈ కేసులో సిఐడి అధికారుల సహకారంతో విచారణ చేశారు. కొంతమంది బాదితులు తమను మాధవరెడ్డి తదితరులు బెదిరించారని రెవిన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. అటువంటి బాధితులు సంబంధిత పోలీస్ స్టేషన్లు ఫిర్యాదు చేస్తే తప్పకుండా కేసులు నమోదు చేస్తామని డీఐజి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, ఇన్వెస్టిగేషన్ అధికారి రాజ్ కమల్ లు పాల్గొన్నారు.

# పాఠశాల విద్యా వ్యవస్థలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

## ఎంఈఓకు వినతిపత్రం



ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాల విద్యా వ్యవస్థలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారి సావిత్రమ్మకి సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ జిల్లా కన్వీనర్ మాణిక్య రాజు మాట్లాడుతూ జీవో నెంబర్ 1పటిష్టంగా అమలు చేయాలన్నారు. విద్యార్థులకు ఇంకా పుస్తకాలు పంపిణి చేయని పాఠశాలలకు వెంటనే పంపిణి చేయాలన్నారు. గత ప్రభుత్వంలో నాడు నేడు పనులలో జరిగిన అవినీతి పైన సిట్టింగ్ జడ్జితో వెంటనే విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేస్తున్నాం. విద్యా హక్కు చట్టాన్ని, ఫీజు నియంత్రణ చట్టాన్ని పటిష్టంగా రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలన్నారు. తక్షణమే తల్లికి వందనం పథకాన్ని వెంటనే అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ భాగ్ కన్వీనర్ శరణ్, నగర కార్యదర్శి శివ, సోహెల్, శ్రావణ్, వెంకటేష్, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవలతోనే ఉపాధ్యాయులకు సమాజంలో గుర్తింపు

**బసిరెడ్డిగారి సుధాకర్ రెడ్డి పదవి విరమణ సన్మాన సభలో ఎంఇవో వెంకటేష్ నాయక్**



సుండుపల్లె,మేజర్‌న్యూస్: ఉత్తమ సేవలతోనే ఉపాధ్యాయులకు సమాజంలో గుర్తింపు లభిస్తుందని యంఇఓ వెంకటేష్ నాయక్ అన్నారు. సుండుపల్లి మండల తిమ్మసముద్రం జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాలలో సోమవారం సుధాకర్ రెడ్డి పదవి విరమణ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు షేక్ ఆరిఫుల్లా ఆధ్వర్యంలో సన్మాన సభను ఏర్పాటు చేశారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు పదవి విరమణ చెందిన సుధాకర్ రెడ్డి దంపతులను దుశ్శాలువ పూలమాలతోసన్మానించి బట్టలు,టేబుల్ ఫ్యాన, మేమంటో బహుకరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, బంధుమిత్రులు సుధాకర్ రెడ్డి దంపతులను పూల మాలలతోనూ, దుశ్యాలవులతోనూ, మెమెంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అరిఫుల్లా,యం ఇ ఓ రవి నాయక్ కాంప్లెక్సు హెచ్ ఎం అబీదుల్ల రాష్ట్ర నాయకులు రవీంద్రనాథ్ రెడ్డి, గ్రామ ప్రజలు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులను అరికట్టండి

రైల్వే కోడూరు మేజర్‌న్యూస్ : రైల్వే కోడూరు పట్టణంలో ఉన్న ప్రైవేటు పాఠశాలల్లో అత్యధికంగా ఫీజులను గుంజుతున్నారని పట్టణంలోని విద్యార్థుల తల్లిదండ్రులు బోరున విలపిస్తున్నారు. ముఖ్యంగా విద్యా సంవత్సరం ప్రారంభమైనప్పటి నుంచి పూర్తి స్థాయిలో ఫీజులను నోట్ బుక్కు లను అత్యధికంగా ధరకు విక్రయం చేస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఫిర్యాదులు చేస్తున్నారు. ముఖ్యంగా ఎల్కేజీ నుండి పదవ తరగతి వరకు భారీ ఎత్తున ఫీజులను వసూలు చేయడంలో రైల్వేకోడూరు పట్టణంలో జోరుగా ప్రచారం సాగుతుంది. వీటిపై కొన్ని ప్రజా సంఘాలు ఇటీవలే పలు ప్రచార మాధ్యమాల్లో విచ్చలవిడిగా ప్రచురితం అయిందని దీనిపై సంబంధిత జిల్లా స్థాయి విద్యాశాఖ అధికారులు చొరవ చూపాలని విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. మండలంలో పూర్తిస్థాయిలో అత్యధికంగా ఫీజులను వసూలు చేయడంలో ఏ పాఠశాలకు ఆ పాఠశాల విచ్చలవిడిగా పనిచేస్తున్నాయి దీనిపై ఏ ఉన్నతాధికారి కూడా కన్నెత్తి చూడకుండా ఎవరికి వారే యమునా తీరుగా వసూలు చేస్తున్నారని పట్టణంలో జోరుగా ప్రచారం జరుగుతొంది. ప్రైవేటు పాఠశాలల్లో పూర్తి స్తాయిలో మౌలిక వసతులు లేవని కొన్నిచోట్ల విద్యార్థులకు ఆడుకొనే గ్రౌండ్ లేకుండా ఉన్న పాఠశాలల్లో అత్యధిక లంచాలు తీసుకొని పాఠశాలలకు అనుమతులను ఇచ్చి ఉన్నారని వీటిపై ఎవరే కానీ విచారణ కానీ చేయలేదని విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొన్నారు. పూర్తిస్థాయిలో పాఠశాలల్లో అరా కొర వసతులతోనే జరుగుతున్నదని అయితే పాఠశాల నియమ నిబంధనలను తృంగలొ తొక్కి యదోచ్చిగా అనుమతులను ఇస్తున్నారని పలువురు ప్రజా సంఘాల నేతలు పేర్కొంటున్నారు.

సూర్య
www.SURYAA.com
గత 17 సంవత్సరాల నుంచి దిగ్విజంగా నడుపబడుతన్న
సూర్య దినపత్రికకు విలేకరులు కావలెను
కడప జిల్లా - కలెక్టరేట్, ఎర్రముక్కపల్లి, రిమ్స్, దువ్వూరు, ప్రొద్దుటూరు రూరల్, వి.ఎన్.పల్లి, కొండాపురం, దువ్వూరు.
అన్నమయ్య జిల్లా : తంబళ్ళపల్లి, మొలకల చెరువు, గుర్రంకొండ, సంబేపల్లి, కలకడ.
సంప్రదించాల్సిన నెంబర్లు :
9177345622, 9491490468, 8897594213

# అభివృద్ధికి అందరు సహకరించండి : ఎంపీపీ



రామాపురం మేజర్ న్యూస్: మండల అభివృద్ధికి సభ్యులందరు అధికారులు. సర్పంచులు. ఎంపీటీసీలు. సమిష్టిగా కృషిచేసి రామాపురం మండలం అభివృద్ధి చేయాలని ఎంపీపీ గడికోట విజయలక్ష్మి అన్నారు. స్థానిక మండల పరిషత్ సభ భవనంలో సోమవారం మండల అధ్యక్షురాలు గడికోట విజయలక్ష్మి అధ్యక్షతనలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో అన్ని గ్రామాలతో పాటు మండల కేంద్రంలో అభివృద్ధికి అందరూ సహకారం అందించాలని ఆమె కోరారు. సాగునీరు. విద్యుత్తు. వైద్య అనారోగ్య పరిస్థితుల్లో అంటువ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆమె అధికారులకు సూచించారు. డిప్యూటీ తాసిల్దార్ సిద్దేశ్వర రావు మాట్లాడుతూ మండలంలో 35 రేషన్‌షాపులు ఉండగా అందులో 12 పర్మనెంట్ షాపులు. 23 తాత్కా లిక షాపులు ఉన్నాయని తెలిపారు. డాక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ వర్షాకాలమైనందున దోమలు వృద్ధి చెంది డెంగ్యు వ్యాధి ప్రబలుతోందన్నారు. ఇండ్లల్లో ఇంటి పరిసరాల్లో నీళ్లు నిల్వ లేకుండా చూసుకోవాలని చెప్పారు. అనంతరం ఎంఈఓ జయచంద్ర మాట్లాడుతూ 33 పాఠశాలలో నాడు నేడు కింద పనులు జరిగాయని. మరికొన్ని పనులు నిధులు లేక ఆగిపోయాయని అన్నారు. ఏపీఓ సురేంద్ర రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో ఉపాధి పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని పని కావాల్సిన వారికి పనులు కల్పిస్తామని ఆయన చెప్పారు. పశువైద్యాధికారి మాట్లాడుతూ గ్రామాల్లో పశువులకు మేకలు గొర్రెలకు నీలిరంగు నాలుక వ్యాధి. గాలికుంటు వ్యాదులు ప్రబలి అధిక సంఖ్యలో మూగ జీవులు మరణిస్తున్నాయని వాటికి టీకాలు వేస్తున్నామని అన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో గర్భవతులకు. బాలింతలకు. పిల్లలకు ప్రభుత్వం మంజూరు చేస్తున్న పౌష్టికాహారం అందిస్తున్నామని ఐసిడిఎస్ సూపర్వైజర్ హుస్సేనమ్మ తెలిపారు. మండల వ్యాప్తంగా 13 గ్రామపంచాయతీలో వివిధ రకాలైన పింఛన్లు ఉన్నాయని గత నెలలో 95 శాతం ఒక రోజులోనే గ్రామ సచి వాలయ ఉద్యోగుల ద్వారా పంపిణీ చేయడం జరిగిందనీ జిల్లాలో ప్రథమ స్థానం రావడం జరిగిందని అన్నారు. మండలంలో 192 క్లస్టర్లలో సచివాలయ ఉద్యోగులు పింఛన్లు పంపిణీ చేయాల్సి ఉంటుందన్నారు. నీలకంఠరావు పేటలో విద్యుత్ స్తంభాలు మంజూరై ఏడాది కావస్తున్న ఇంతవరకు ఎలాంటి పనులు చేపట్లేదు అన్నారు. చిట్లూరు పంచాయతీ పాలన్నగారిపల్లెలో ట్రాన్స్ఫార్మర్ మంజూరై ఏడాది కావస్తున్న ఇంతవరకు ఏర్పాటు చేయలేదని సభ్యులు సభా దృష్టికి తీసుకువచ్చారు. ప్రతిపల్లెకు ఆర్టీసీ సర్వీసులు కల్పిస్తామని ఏపీఎస్ ఆర్టీసీ అధికారి తెలిపారు. రాష్ట్ర రవాణా, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి సూచనల మేరకు రాయచోటి డిపో పరిధిలోని అన్ని గ్రామాలకు రోడ్డు సర్వే నిర్వహించి ప్రయాణికులు ఉన్న ప్రతి చోటకు బస్సు సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. కార్యక్రమంలో జడ్పిటిసి వెంకటరమణ మండల ఉపాధ్యక్షులు రవిశంకర్‌రెడ్డి (బాబు) సర్పంచుల సంఘం అధ్యక్షుడు అయోధ్యపురం నాగభూషణ్ రెడ్డి. ఎంపీడీవో ప్రభాకర్. డిప్యూటీ తాసిల్దార్ సిద్దేశ్వరరావు, డాక్టర్ వినోద్ కుమార్. ఎం ఈ ఓ లు జయ చంద్రుడు. రామకృష్ణుడు. ఏవో నాగమణి. చంద్రబాబుల్ రెడ్డి. ఏపీవో సురేంద్రనాథరెడ్డి సర్పంచులు ఎంపీటీసీలు మండల గ్రామ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# దోమలకు నిలయంగా కడప ఆర్టీసీ బస్టాండ్



కడప సిటి మేజర్ న్యూస్: నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో నెలల తరబడి మురుగు నీటి నిల్వతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే పారిశుద్ధ్య చర్యలను ముమ్మరం చేయాలని సిపిఐ నగర కార్యదర్శి ఎన్. వెంకట శివ డిమాండ్ చేశారు. సోమవారం ఆర్టీసీ ఆర్ఎం కార్యాలయంలో కడప డిపో మేనేజర్ డిల్లేశ్వరరావుకు సిపిఐ నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వెంకట శివ మాట్లాడుతూ నెలల తరబడి పాచి పట్టిన మురికి నీరు రహదారిపై నిల్వ ఉండడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా సంబంధిత ఆర్టీసీ అధికారులు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. సాక్షాత్తు ఆర్టీసీ డిపో మేనేజర్ కార్యాలయంలోకి వెళ్లే ప్రధాన గేటు వద్దనే మురుగు నీటి నిలువతో రాళ్లు వేసుకుని రాకపోకలు సాగించే దుస్థితి ఉండడం సిగ్గుచేట న్నారు.కడప ఆర్టీసీ బస్టాండ్ పరిసర ప్రాంత మంతా అధ్వానంగా తయార యిందని చెప్పారు చిన్నపాటి వర్షానికే ఆర్టీసీ బస్టాండ్ అవుట్ గేట్ సమీప మంతా రోజుల తరబడి వర్షపు మురికినీటితో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రన్నారని పారిశుద్ధ్య మెరుగుకు తగు చర్యలు వెంటనే చేపట్టాలన్నారు లేకపోతే సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన తప్పదని వారు పేర్కొన్నారు. వినతి ఇచ్చిన వారిలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి ఉద్దే మద్దిలేటి, నగర కార్యవర్గ సభ్యులు మల్లికార్జున, శంకర్ నాయక్, సుబ్బరాయుడు, భాగ్యలక్ష్మి, యేసు రత్నం, అంకుశం ఉన్నారు.

# ఏపీ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆగష్టు 9న చలో ఢిల్లీ



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ ఆగష్టు 9 న ఏపీ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించ తలపెట్టామని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఏ సుధాకర్ మాదిగ పేర్కొన్నారు. సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాదిగల ఆత్మ గౌరవం కోసం నిర్వహించ తలపెట్టిన చలో ఢిల్లీ మాదిగల మహా ధర్నా కార్యక్రమం ఆగస్టు 9వ తేదీ జరుగుతుందని వివరించారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి రాగానే 100 రోజుల్లో ఎస్సీ వర్గీకరణ, ఎస్సీలను ఏబిసిడిలుగా విభజిస్తామని మాదిగ దండోరా సభలకు వచ్చి ఎస్సీలలో 59 కులాలు రిజర్వేషన్ సమాన పంపిణీ జరపాలని చెప్పిన బిజెపి పేదలు మాట తప్పారని తెలిపారు. ఏపీ ఎంఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు దాసరి సువర్ణరాజు మాదిగ ఆధ్వర్యంలో జరుప తలపెట్టిన చలో ఢిల్లీ మాదిగల మహా ధర్నాకు రాష్ట్ర వ్యాప్తంగా భారీగా తరలివస్తున్నారని వివరించారు. కార్యక్రమంలో రాజేశ్, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు రాజేశ్వరి, రాష్ట్ర మహిళా కార్యదర్శి మద్దిలేటమ్మ పాల్గొన్నారు.

# వ్యవసాయరంగం పట్ల కేంద్రం నిర్లక్ష్య వైఖరిని వీడనాడాలి

మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : వ్యవసాయశాఖ మాజీమంత్రి, రైతుసంఘాల సమన్వయ సమితి కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వరరావు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గత మంగళవారం నాడు ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్లో వ్యవసాయ రంగానికి నిధులు కేటాయింపులు తగ్గిపోతున్నాయని, కేంద్ర బడ్జెట్లో కేటాయించిన నిధులు వ్యవసాయ రంగాన్ని సంక్షోభం నుండి రైతుల ఆత్మహత్య నుండి కాపాడలేవని ఇది కార్పొరేట్లకు ఊడిగం చేసే బడ్జెట్ అన్నారు.సోమవారం అన్నమయ్య జిల్లా మదనపల్లిలో యన్.వి.ఆర్ ఫంక్షన్ హాల్ నందు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అధ్యక్షులు ఈశ్వరయ్య అధ్యక్షతన రైతు సమ్మేళనం జరిగింది.ముఖ్య అతిథిగా హాజరైన వడ్డే మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కార్పొరేట్లకు పన్ను రాయితీలు,రుణమాఫీలు చేస్తున్నారని కానీ దేశానికి తిండి పెట్టే రైతాంగానికి మాత్రం బడ్జెట్ కోతలు పెడుతూ వ్యవసాయం రంగాన్ని గాలికి వదిలేసిందన్నారు.స్వామినాథన్ సిఫారసులు మేరకు 50 శాతం కలిపి మద్దతు ధరల ప్రకటించి చట్ట బద్ధత కల్పించాలని రైతాంగం ఉద్యమాలు చేస్తుంటే పెడచెవిన పెడుతున్నారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం జరుగుతున్న పార్లమెంటు సమావేశాల్లో రైతు రుణమాఫీ చేసి ఉపశమనం కలిగించి ఆత్మహత్యల నుండి రైతాంగాన్ని కాపాడాలని కోరారు. కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్య దర్శి కెవివి ప్రసాద్, రైతుసంఘం రాష్ట్ర నాయకులు కాటమయ్య, జమలయ్య, కెవి జగన్నాథం, రామానాయుడు, అప్పుల నాయుడు, డేగా ప్రభాకర్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివారెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్ నరసింహులు, సహాయకార్యదర్శి మహేష్, సీపీఐ మదనపల్లి నియోజకవర్గ కార్యదర్శి మురళి పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా మొహరం వేడుకలు

### హాజరైన టిడిపి జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్



పెద్దమండ్యం,మేజర్ న్యూస్ : కలిచెర్లలో సోమవారం మొహరం (పీర్ల పండుగ) వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు అన్న మయ్య జిల్లా టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేం ద్ర యాదవ్ హాజరై పీర్ల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొహరం వేడుకలను కుల మతాలక తీతంగా భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం ఆనవాయితీ అన్నారు.పీర్లను ప్రత్యేకంగా అలంకరించి కన్నులు పండగలా ఊరేగిం చడం అద్భుతంగా ఉందన్నారు. దైవ కార్యక్రమమైన మొహరం వేడుకలలో పార్టీ నాయకులతో కలిసి పాల్గొన డం ఆనందంగా ఉందన్నారు. పెద్దమండ్యం, కలిచెర్ల మొహరం వేడుకలకు ప్రసిద్ధిగాంచాయని కితాబు నిచ్చారు. సురేంద్ర యాదవ్ తోపాటు మండల టిడిపి మాజీ అధ్యక్షులు నానబాల ప్రసాద్, ఆంజి, నజీబ్, రామాంజులు, ప్రభాకర్‌రెడ్డి, సయ్యద్ షావలి, అక్బర్‌సాబ్ పాల్గొన్నారు.

# అట్లూరు ప్రభుత్వ మద్యం షాపులో చోరీ



అట్లూరు, మేజర్ న్యూస్ : బద్వేల్–కడప ప్రధాన రహదారి మండలంలోని అట్లూరు క్రాస్ రోడ్డు సమీపంలోని మెయిన్ రోడ్ వద్ద ప్రభుత్వ మద్యం షాపులో సోమవారం తెల్లవారుజామున సుమారు మూడు గంటల సమయంలో చోరీ జరిగింది. ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈషాపులో రూ. 4.88 లక్షల నగదును ఇనుప పెట్టె పగులగొట్టి గుర్తుతెలియని వ్యక్తులు తీసుకెళ్లారు. ఇనుప తలుపులకు రెండు తాళాలు. చెక్క తలుపులకు మరో తాళం. మూడు తాళాలు పగులగొట్టి మద్యం షాపులో చోరీకి పాల్పడ్డారు. నగదు ఉంచిన ఇనుపు పెట్టను మద్యం షాపుకు దూరంగా తీసుకెళ్లి పగులగొట్టి నగదు తీసుకున్నారు. చోరీకి పాల్పడిన నగదు పెట్టెను పోలీసులు గుర్తించారు. మద్యం షాపులో సూపర్వైజర్ పాటు సహాయకులు ఇద్దరు, నైట్‌వాచ్‌మెన్లు ఇద్దరు న్నారు. ఈ ఐదు మంది పైనే పోలీసులు చోరీపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. రాత్రి కాపలా ఉండాల్సిన వాచ్మెన్లు అక్కడ లేరని పోలీసులు స్పష్టం చేసారు. శనివారం, ఆదివారం రెండు రోజులు బ్యాంకులు సెలవు కావడంతో ఎక్కువ నగదు ఉందని బావించి చోరీకి పాల్పడ్డారు. మద్యం షాపు పక్కన ఉన్న హొటల్ నిర్వాహకులు చోరీపై పోలీసులకు ఫిర్యాదు చేయడంతో హుటాహుటిన అట్లూరు ఎస్సై కేసిరాజు సంఘటన స్థలానికి చేరుకొని సిబ్బందిని అదుపులోకి తీసుకొని విచారణ మొదలెట్టారు. కడప నుంచి క్లూస్ టీం చోరీ జరిగిన ప్రదేశంలో వేలిముద్రలు సేకరించారు. ఎస్సైజ్ సీఐ కృష్ణకుమార్, ఎస్సై వెంకటేషు, అట్లూరు ఎస్సై కేసిరాజు చోరీ జరిగిన మద్యం షాపు సిబ్బందిని విచారించి, సంఘటన జరిగిన తీరును పరిశీలించారు. జిల్లాలో అక్కడక్కడా మద్యం షాపుల్లో చోరీలు జరుగుతున్నాయని కొన్ని విచారణలో ఉన్నాయని మరికొన్ని చోరీ సొమ్ము సిబ్బందితోనే వసూలు చేసామని బాధ్యులు వారే అవుతారని సీఐ కృష్ణకుమార్ తెలిపారు.

# ఎస్టీయు జిల్లా మహిళాకమిటీ కన్వీనర్‌గా కవిత నియామకం



కలసపాడు మేజర్ న్యూస్ : రాష్ట్రోపాధ్యాయసంఘం(ఎస్టీయు) కడప జిల్లా మహిళాకమిటీ కన్వీనర్‌గా ప్రధానోపాధ్యాయురాలు పి.జె.పి.కవిత నియామకం హర్షించదగ్గ విషయమని ఎస్టీయు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పి.రమణారెడ్డి పేర్కొన్నారు. సోమవారం కలసపాడులోని బాలికోన్నత పాఠశాల యందు కలసపాడు మండలశాఖ ఆధ్వర్యంలో నిర్వ హిం చిన అభినందన కార్యక్రమంలో పాల్గొన్న రమణారెడ్డి మాట్లాడుతూ, ఉపాధ్యాయ ఉద్యమాలలో మహిళల పాత్ర తగ్గిపోతున్న ప్రస్తుత తరుణంలో కవిత లాంటి వారు ముందుకు రావడం అభినందనీయమన్నారు. కవిత లాంటి వారిని నేటితరం మహిళామణులు ఆదర్శంగా తీసుకొని సంఘాలలో క్రియాశీలక పాత్ర పోషించడానికి ముందుకురావాలన్నారు. నూతనంగా జిల్లా మహిళా కమిటీ కన్వీనర్‌గా నియమితులైన కవిత మాట్లాడుతూ మహిళా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానన్నారు. ఉద్యమ భావజాలం, పోరాటపటిమ కలిగిన ఎస్టీయు ద్వారా ఉపాధ్యాయ,విద్యారం సమస్యల పరిష్కారం కోసం జరిగే పోరాటాలలో మహిళా ఉపాధ్యాయినులను చైతన్యపరచి పాల్గొనేలా కృషి చేస్తానన్నారు. తదనంతరం కవితను ఎస్టీయు నాయకులు, పాఠశాల ఉపాధ్యాయులు శాలువా, పూలమాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఎస్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సి.వెంకటరెడ్డి, బి.ఎన్.వి.ప్రసాద్, జిల్లా కార్యవర్గసభ్యులు శేఖర్‌బాబు, సత్యనారాయణ, శివారెడ్డి, మండల కార్యవర్గ సభ్యులు సలోమి సత్యవతి, మహబూబ్ చాంద్, విజయ భాస్కర్ రెడ్డి, వీరారెడ్డి, గురుప్రసాద్ పాల్గొన్నారు.

# రాజంపేటలో ఇసుక రిచ్‌ను ఏర్పాటు చేయాలి



రాజంపేట మేజర్ న్యూస్. రాజంపేటలో ఇసుక రిచ్ ఏర్పాటు చేసి భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలని రాజంపేట సబ్ కలెక్టర్‌కు రాజంపేట భవన నిర్మాణ కార్మిక సంఘం నేతలు సోమవారం వినతి పత్రం అంద జేశారు. అంతకు ముందు వారు నినాదాలు చేస్తూ సబ్ కలెక్టర్ కార్యాలయం వద్దకు ర్యాలీగా చేరుకున్నారు. ఇసుక లేకపోవడం వల్ల ఉపాధి కోల్పోయామని వారు తెలిపారు. వారం రోజుల్లో ఇక్కడ ఇసుక రీచ్‌ను ఏర్పాటు చేయకపోతే పోరాటం ఉధృతం చేస్తామని వారు తెలిపారు.

# సూపర్ వైజర్‌ను వీధిలో నుంచి తొలగించాలని కలెక్టర్‌కు వినతి



రాయచోటి, మేజర్‌న్యూస్: పీలేరు వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి పారి శుద్ధ్య కార్మికుల సూపర్వైజర్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసులు రెడ్డిని విధుల నుంచి తొలగించాలని సోమవారం నాడు అన్నమయ్య జిల్లా జిల్లా కలెక ్టర్‌కు భారతీయ అంబేద్కర్ సేన జిల్లా కోకన్వీనర్ పాలకుంట శ్రీనివాసులు వినతి పత్రం సమర్పించి ఫిర్యాదు చేశారు. అనంతరం ఫిర్యాదు పై జిల్లా కలె క్టర్ శ్రీధర్ స్పందించి జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డేవిడ్ కుమార్ ని పిలిచి పీలేరు ప్రభుత్వ ఆసుపత్రిలో సూపర్వైజర్ శ్రీనివాసులు రెడ్డి చేసిన అవినీతిపై అతనికి సహకరిస్తున్న అధికారులపైన సమగ్ర విచారణ జరిపి నాకు నివేదిక ఇవ్వాలని ఆదేశించడం జరిగిందన్నారు. అనం తరం పాలకుంట శ్రీని వాసులు మాట్లాడుతూ పీలేరు పట్టణంలోని వంద పడ కల ప్రభుత్వ ఆసుపత్రి నందు అధికారికంగా 13 మంది పారిశుధ్య కార్మికులు ఉన్న, సుమారుగా 8 సంవత్సరముల నుండి 12 మంది విధి నిర్వహణ లో ఉన్నారు అందులో కొంత మంది పారిశుద్ధ్య కార్మికులపై అధిక పనిబారం మోపి వారిచే పనులు చేయిస్తూ వారి శ్రమను, కష్టాన్ని దోచుకొని దోపిడీకి పాల్పడిన శ్రీ చైతన్య జ్యోతి పారిశు ధ్య కార్మికుల ఏజెన్సీ సూపర్వైజర్ శ్రీనివా సరెడ్డి ఇతను గతంలో కూడా శ్రీకృష్ణ పారిశుధ్య కార్మికుల ఏజెన్సీ నందు కూడా కార్మికుల శ్రమను దోపిడీ చేసి వారి కష్టాన్ని దోచుకున్నాడన్నారు. దాదాపు 8 సంవత్సరాల నుంచి పారిశుధ్య కార్మి కురాలుగా బోగస్ పేర్లతో (జి.అనిత, జి.అమరావతి) వారి పేర్లు హాజరు పట్టిక లో రాసి వారు విధులు నిర్వహించక పోయిన విధులు నిర్వహిస్తున్నట్లు చూపి వేతనం దండుకుంటున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. సూపర్వైజర్ గా వ్యవహరి స్తున్న శ్రీనివాసులు రెడ్డి అగ్రకులానికి చెందిన వారు కావడంతో అతను ఆసు పత్రి నందు ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తూ తను ఏం చేసినా ఎవరు అడిగే వారు లేరని ,ఆసుపత్రి సిబ్బందిని, అధికారులను తన గుప్పెట్లో పెట్టుకుని పీలేరు ప్రభుత్వ ఆసుపత్రిని తన అడ్డాగా మలుచుకొని కొన్ని సంవత్సరాల నుంచి ఆసు పత్రి నందు విధులు నిర్వహించ కుండా పనిచేయని కార్మికులకు కూడా వేత నం చెల్లిస్తున్నారని, ఈ నేపథ్యంలో ఆసుపత్రి నందు పారిశుద్ధ కార్మికుల సిబ్బం ది కొరత ఉందని తెలిసిన కూడా అగ్రకులానికి చెందిన జి .అమరావతి విధు ల్లో భాగస్వామ్యం చేయకుండా మిగతా కొంతమంది పారిశుధ్య కార్మికుల పైన అధిక పనిభారం మోపడం చాలా బాధాకరమన్నారు.అవినీతికి పాల్పడిన పారి శుద్ధ్య కార్మికుల సూపర్వైజర్ శ్రీనివాసులు రెడ్డి పై శాఖపరమైన చర్యలు తీసుకొ ని విధుల నుంచి తొలగించాలని భారతీయ అంబేద్కర్ సేన నాయకులు ప్రభు త్వ ఆసుపత్రి పర్యవేక్షణ అధికారి డాక్టర్ చంద్రశేఖర్ దృష్టికి పలుమార్లు తీసు కువెళ్లిన ఆయన స్పందించకపోవడంతో ఫిర్యాదు రూపంలో కూడా వినతి ప త్రం సమర్పించారు. అతనిపై ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై ఆసు పత్రి పర్యవేక్షణ అధికారి నిర్లక్ష్య వైఖరి ప్రస్ఫూటంగా తేట తెల్లమవుతున్న ది. అవినీతికి పాల్పడింది వాస్తవమేనని ఇదంతా పీలేరు మెడికల్ ఆఫీసర్ డాక్ట ర్ చంద్రశేఖర్, పూర్వపు పీలేరు మెడికల్ ఆఫీసర్ ప్రస్తుత జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డేవిడ్ కుమార్‌కి తెలిసే తప్పు చేశానని బహిరంగంగా పారిశుద్ధ్య కార్మికుల సూపర్వైజర్ శ్రీనివాసులు రెడ్డి చెబుతున్న అతనిపై పీలేరు ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షణ అధికారి శాఖ పరమైన చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం చూస్తుంటే ఈ వ్యవహారం అంతా డాక్టర్ చంద్ర శేఖర్‌కి తెలిసే జరిగిందని స్పష్టంగా అర్థం అవుతుందన్నారు.అవినీతికి పాల్పడి న పారిశుద్ధ్య కార్మికుల సూపర్వైజర్ శ్రీనివాసులు రెడ్డిని అతనికి వత్తాసు పలు కుతున్న ఆసుపత్రి పర్యవేక్షణ అధికారి డాక్టర్ చంద్రశేఖర్‌లపై విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకోవాలని అలాగే అవినీతికి పాల్పడిన పారిశుద్ధ్య కార్మికుల సూపర్వైజర్ శ్రీనివాసులు రెడ్డినీ విధుల నుంచి తొలగించి, దోచుకున్న సొమ్ము ను తిరిగి చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఉద్దేశంతో నేడు కలెక్టర్ కార్యాల యం ముందు జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో కలెక్టర్ వారికి ఫిర్యాదు చేయడం జరిగిందని వీరు తెలిపారు.

## శ్రావణ మాస పోస్టర్లను ఆవిష్కరించిన :ఎమ్మెల్సీ



చక్రాయపేట మేజర్‌న్యూస్ : చక్రాయ పేట మండలం గండి వీరాంజ నేయ స్వామి శ్రావన మాస మహోత్సవం పోస్టర్ ను ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గండి దేవస్థాన ఈ ఓ వెంకట సుబ్బయ్య, ఆలయ పురోహితులు కేసరి స్వామి లు సోమవారం ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి పులివెందులలోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి గండి శ్రావన మాస మహోత్సవం పోస్టర్ ను రాంగోపాల్ రెడ్డి చే ఆవిష్క రించారు. అనంతరం శ్రావణ మహోత్సవాలకు తప్పకుండా రావాలని ఆహ్వా నాన్ని అందించారు. వాటిలో భాగంగా గండి లో జరుగుతున్న దేవాలయం అభివృద్ధి పనులపై ఎమ్మెల్సీ వారితో చర్చించారు. అనంతరం శ్రావణ మహో త్సవం పూజలకు తప్పకుండా హాజరవుతానని వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భావితరాలకు స్పూర్తి నందించేలా పధకాలకు మహనీయుల పేర్లు : యంబడి కిరణ్



కలసపాడు, మేజర్‌న్యూస్ : 2019 కి ముందు ఏపి రాష్ట్ర విద్యా శాఖ లోని పథకాలకు, కార్యక్రమాలకు అబ్దుల్ కలాం వంటి స్పూర్తి ప్రధాతల పేర్లు ఉండేవి. జగన్ అధికారం లోకి వచ్చాక అహంకారంతో మహనీయుల పేర్లన్ని టినీ తీసేసి తన పేర్లు పెట్టుకున్నాడు. ప్రజా కూటమి ప్రభుత్వం విద్యాలయాలను రాజకీయా లకు అతీతంగా భరత మాత ముద్దు బిడ్డల పేర్లు పెట్టడం హర్షించదగ్గ విషయం. జగనన్న పేరుతో ఉన్న పలు పథకాలకు దేశానికి విశేష సేవలు అందించిన భరతమాత ముద్దుముద్దు బిడ్డ లైన సర్వేపల్లి రాధాకృష్ణన్, అబ్దుల్ కలాం, డొక్కా సీతమ్మ పేర్లు పెట్టి సరస్వతి నిలయాలుగా తీర్చిదిద్దాలనే సంకల్పం, మన చరిత్ర ను, సంస్కృతి ని గుర్తు చేసేలాచేసేలా భావితరాలకు స్పూర్తి నందించేలా ఉన్నాయని కలసపాడు మండలం, సింగరాయపల్లె తెలుగు దేశం పార్టీ నాయకులు యంబడి కిరణ్ అన్నారు.

## వెలుగు చిన్నారులు,వృద్ధులకు అన్నదానం



మదనపల్లె,మేజర్ న్యూస్ : పట్టణంలోని అమ్మచెరువుమిట్ట నందు గల వెలుగు సంస్థకు స్వర్గీయ విజయ మోహన్ రెడ్డి (అగ్రికల్చర్ ప్రొఫెసర్ ,బెంగు ళూరు) సతీమణి ఎన్.ప్రమీ లమ్మ, యుఎస్ఎలో ఉంటున్న వారి కుమారుడు భాస్కర్ రెడ్డి, కోడలు అమూల్య వారి పిల్లలు సోమవారం వెలుగు వృద్ధాశ్రమానికి విచ్చేసి వృద్ధాశ్రమంలోని వృద్ధులను ప్రేమగా పలకరించి వారి యోగ క్షేమాలను అ డిగి తెలుసుకున్నారు.సేవభావంతో వెలుగు ప్రత్యేక పాఠశాలలోని పిల్లలకు మరియు వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం కార్యక్రమం,వృద్ధులకు చీరల పంపిణీ చేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు.వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి ఎన్.ప్రమీలమ్మ, భాస్కర్ రెడ్డికి,శాలువాతో సత్కరించి మొమెంటోను అందజేశారు.ఈ కార్యక్రమంలో వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి,కన్వీనర్ భాగ్యలక్ష్మి,ప్రిన్సిపాల్ లీనా కుమారి,సోషల్ వర్కర్ గీత ,వెలుగు సిబ్బంది,వృద్ధులు,పిల్లలు పాల్గొన్నారు.

## గత వైకాపా ప్రభుత్వ హయాంలో మితిమీరిన భూకబ్జాలు

### మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా



మదనపల్లె,మేజర్‌న్యూస్ : మదనపల్లి నియోజకవర్గంలో జరిగిన భూ ఆక్రమణల్లో ఎంతటి వారినైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా హెచ్చరించారు.సోమవారం స్థానిక ఎమ్మెల్యే నివాసం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ మదనపల్లికి నూతన తహసీల్దార్ నియామకం జరిగిన రెండు రోజుల్లోనే ప్రత్యేకంగా గ్రామాల్లో గ్రీవెన్స్ ఏర్పాటు చేసి ఫిర్యాదులు సేకరించి వాటిని పరిష్కరించడం జరుగుతుందని చెప్పారు.పేదల భూముల కబ్జా చేస్తే పోలీసుల ద్వారా చర్యలు తప్పవని, భూమాఫీయాపై ప్రజలకు అభద్రత అవసరం లేదని భరోసాని చ్చారు. తాను గడిచిన ఏడు రోజులుగా శాసనసభ సమావేశాలు జరుగుతున్న సమయంలో మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో అగ్నిప్రమాదం హాట్ టాపిక్ గా చర్చ నడిసిందన్నారు.గత ఐదేళ్లు వైఎస్ఆర్సిపి సొంత అజెండాతో పనిచేసిందే తప్ప, ప్రజాస్వామ్య విలువలకు పాతరేసిందని విమర్శించారు. రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ పోలీసు వ్యవస్థను సొంత ఆఫీసులుగా మార్చి,యాక్ట్ 307ను ద్వారా కేసులు పెట్టి జైలుకు పంపించిన చరిత్ర వారిదని విమర్శించారు.మదనపల్లి పట్టణం బికె పల్లి హౌసింగ్ కాలనీలో పేదలకు ఇంటి స్థలాలు ఇస్తే వైసిపి నాయకులు బినామీల ద్వారా ఆరు కోట్ల రూపాయలు అక్రమంగా వసూలు చేశారని నిప్పులు చెరిగారు.బైపాస్ రోడ్డు నందు ఎంపీ తల్లి పేరుతో రిజిస్టర్ చేశారని,వలసపల్లిలో 12 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంటే అందులో కట్టడాలు కొనసాగుతున్నాయని,గొల్లపల్లి క్రాస్ నందు ట్రాన్స్కో ఉద్యోగులకు ఇంటి స్థలాల కోసం కేటాయించిన స్థలంలోనూ 10 కుంటలు కబ్జాకు గురి అయిందని విమర్శించారు.యాతాల వంక పరిధిలో 50 ఎకరాల డీకేటి భూమి కబ్జాకు గురయిందని అదే విధం గా తంబళ్లపల్లె నియోజకవర్గంలోని బూదోపిడి కొనసాగిందన్నారు.భూములు ఇవ్వని వారికి 22 ఏ పెట్టించి ఇబ్బందులకు గురి చేశారన్నారు.సిటిఎం చెరువులో అక్రమణలు జరిగాయిని తెలిపారు.గతంలో అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీష,మదనపల్లి ఆర్డీవో మురళీలు వైసిపి నేతలకు తొత్తులుగా పని చేశారని విమర్శించారు.

## మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుదాం

### ప్రజలకు ఎమ్మెల్యే షాజహాన్ బాషా పిలుపు

మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : మొక్కలు నాటే మహా యజ్ఞంలో పుర ప్రజలంతా భాగస్వామ్యం కావాలని ఎమ్మెల్యే షాజహాన్ బాషా పిలుపుని చ్చారు.సోమవారం మున్సిపల్ కమిషనర్ ప్రమీల కట్లాటపల్లి రోడ్డులో మొక్క లు నాటే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా,ముఖ్య అతిథిగా మదనపల్లి శాసన సభ్యులు యం.షాజహాన్ బాషా హాజరాయ్యారు.ఇందులో భాగంగా మొక్కలు నాటి నీరు పోసి పట్టణంలో పచ్చదనం పెంపొందించి,కాలుష్యం తగ్గించ దానికి ఈ యజ్ఞంలో ప్రజలంతా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.ప్రతి ఒక్కరు నాటిన మొక్కలు కాపాడడానికి,వున్న చెట్ల సంరక్షణకు ప్రజలు సహకరించాలని కోరారు.పచ్చదనాన్ని పెంపొందించిన్నప్పుడు మాత్రమే పర్యావరణాన్ని కాపాడుగలుగుతామన్నారు.వాతావరణ కాలుష్యం అధికమైతే మానవ మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర చేనేత విభాగం నాయకులు బొమ్మిశెట్టి పురుషోత్తం,రాటకొండ శ్రీనివాసులు నాయుడు,నాగూర్ వలి,షంషీర్,యర్రబెల్లి వెంకటరమణారెడ్డి, కంచర్ల మల్లికార్జున నాయుడు,కమలామ్రి కృష్ణ,బండి పవన్ కుమార్,బీదం గురునాథ్ యాదవ్,మోహన్ రెడ్డి బాలమాలి శేఖర్,జీవి నాయుడు,జెసిబి మధుసూదన్ రెడ్డి,జెసిబీ వేణు,రెడ్డి రాయల్స్,పొదల నరసింహులు,పూలకుంట్ల హరిబాబు,బాలు,రెడ్డి బూ తదితరులు పాల్గొన్నారు.

## అట్లూరు తహసీల్దారు కు ఘన సన్మానం



అట్లూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో 2024 సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సత్య సాయి జిల్లా నుండి బదిలీపై కడప జిల్లా అట్లూరు మండలానికి వచ్చి ఎలక్షన్ లో ఎలాంటి అవాంతరాలు జరగకుండా సజావుగా జరిపించి మళ్లీ సొంత జిల్లాకు బదిలీపై వెళుతున్న తహసీల్దారు ఎం వేణుగోపాల్ ను అట్లూరు తహసీల్దారు కార్యాలయ సిబ్బంది ఇంచార్జ్ తహసీల్దార్ రవిశంకర్ ఘనంగా పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ రవిశంకర్ మాట్లా డుతూ విధి నిర్వహణలో ప్రభుత్వ ఉద్యోగస్తుల బదిలీలు సర్వసాధారణ మన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఇంచార్జ్ పోతిరెడ్డి రెడ్డయ్య, పాలకొండు రాజశేఖర్ రెడ్డి , వీఆర్ఏల సంఘం రాష్ట్ర అధ్యక్షులు నల్లిపోగు. నాగేశం, ఆర్ఐ కరిముల్లా, జూనియర్ అసిస్టెంట్ వేణు, వీఆర్వోలు దొరబాబు, దస్త గిరి, సుబ్బన్న ,వెంకట సుబ్బమ్మ , సర్వేయర్ శ్రీనివాసులు, ఎలక్షన్ జూనియర్ అసిస్టెంట్ విజయ్ కుమారి,కంప్యూటర్ ఆపరేటర్ బందయ్య వీఆర్‌ఏ సిబ్బంది, టిడిపి యువ నాయకుడు కొమ్మూరు గురు ప్రసాద్ రెడ్డి, అల్లం వెంకటసుబ్బయ్య, ఈశ్వర్ రెడ్డి , కుమ్మరి వారి పల్లి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.